




నేటి దినపత్రిక

# సూర్య

ఉత్తరాంధ్ర

శనివారం 11-5-2024 పేజీలు 6

www.suryaa.com

విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం

విజయనగరం శ్రీకాకుళం


# అపురూపం అప్పన్న నిజరూపం













2లో

## అరకులో స్పీడ్ తగ్గిన 'ఫ్యాన్'



**విశాఖపట్నం, మే 10, మేజర్ న్యూస్:** అరకులోయ ఎస్టీ రిజర్వ్డు అసెంబ్లీ నియోజకవర్గంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపు కష్టాలను ఎదుర్కొంటోంది. సార్వత్రిక ఎన్నికల్లో ఈ నియోజకవర్గం నుంచి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా రేగం. మత్స్యలింగం పోటీ చేస్తున్నారు. గత ఐదేళ్ల పాలనలో నియోజకవర్గంలో ఎటువంటి అభివృద్ధి లేకపోవడంతో ఈ నియోజకవర్గం పరిధిలోకి వచ్చే ఆరు మండలాల ప్రజలు తీవ్ర అసం తృప్తితో ఉన్నారు. ప్రస్తుత శాసనస˘భ్యుడు చెట్టి.పాల్గుణ ఐదేళ్లకు ముందు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో నెరవేర్చకపోవడంతో ఆగ్రహంతో ఉన్న ఈ ప్రాంత ఓటర్లు ఈ దఫా అసెంబ్లీ ఎన్నికల్లో వేరే పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారు. అరకులోయ నియోజకవర్గానికి సంబంధించి అసెంబ్లీ టికెట్ కోసం అనేకమంది గిరిజన నాయకులు ముమ్మర ప్రయత్నాలు కొనసాగించారు. పలువురు నాయకులయితే అమరావతిలో మకాం మిగతా 2లో

## మత సమరస్యాన్ని కాపాడింది నేనే..!

### - ముస్లింల మనోభావాలు గౌరవించా- ముస్లిం నేతలతో మాజీ సీఎం చంద్రబాబు నాయుడు



విశాఖపట్నం, మే 10, మేజర్‌న్యూస్ :దేశంలో ఏ రాష్ట్రంలో చేయలేనన్ని అభివృద్ధి పనులను తాను చేపట్టానని మీరంతా సహకరిస్తే మరిన్ని సంక్షేమ ఫలాలు మీకందిస్తానని మాజీ సీఎం చంద్రబాబునాయుడు హామీనిచ్చారు. శుక్రవారం టీడీపీ కార్యాలయంలో ముస్లిం పెద్దలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ హైదరాబాద్‌ను ఐటీ పరంగా అభివృద్ధి చేసిన తరువాత ఓల్డ్ సిటీ అభివృద్ధి జరిగిందని, ముస్లింల మనోభావాలను కాపాడాలనేదే నా లక్ష్యం అన్నారు. ఇంకా ఆయనేమన్నారంటే ... జాతీయ ఉర్దూ విశ్వవిద్యాలయాన్ని హైదరాబాద్ కు తీసుకువచ్చాము. ఒక్కసారి 13 జిలాల్లో ఉర్దూ భాష ను ద్వితీయ బాషా చేసింది టీడీపీ ప్రభుత్వం. హైదరాబాద్ లో హజ్ హౌస్ నిర్మించాము. ముస్లిం ఉపముఖ్యమంత్రి ఒక ఉత్సవ విగ్రహం. గతం లో ప్రారంభించిన పనులు పూర్తి చేయలేకపోయా. ఇమామ్ లకు మొదటిసారి గౌరవ వేతనం ఇచ్చింది టీడీపీ ప్రభుత్వమే. ముస్లిం ల రిజర్వేషన్లు కాపాడిన పార్టీ టీడీపీ. నేను ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు ముస్లింలకు న్యాయం జరిగింది. 50 సంవత్సరాలకే ముస్లింలకు పెన్షన్ ఇస్తానని చెప్పిన పార్టీ టీడీపీ. వైసీపీ నాయకుల ఇబ్బందులు తట్టుకోలేక మిస్బా ఆత్మహత్య చేసుకుంది. జగన్మోహన్ రెడ్డి పాలన లో ముస్లిం లపై దాడులు విపరీతంగా పెరిగిపోయాయి. నేను ముస్లిం లకు అండగా ఉంటాను..గతంలో ముస్లింలు కు అండగా ఉన్నాను. ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్లు కపడ కుంటాం. ఏ కారణం లేకుండా నన్ను అరెస్ట్ చేశారు. జగన్ ల్యాండ్ గ్రాపింగ్ చట్టం జగన్ తీసుకువచ్చారు. జగన్మోహన్ రెడ్డి ని సొంత చెల్లెలు వ్యతిరేకిస్తున్నారు. సొంత తల్లే ఆయన వెంట లేరు. జగన్ ఏమి మిగతా 2లో

## ఉత్తరాంధ్ర ద్రోహి.. బొత్సను చిత్తుగా ఓడించాలి

### టీడీపీ నాయకుడు సుంకరి రమణమూర్తి



**గుర్ల, మే10, మేజర్‌న్యూస్:** ఉత్తరాంధ్ర ద్రోహి బొత్స సత్యన్నారాయణను చిత్తుగా ఓడించాలి అని ఉత్తరాంధ్ర విద్యార్థి సేన వ్యవస్థాపక అధ్యక్షుడు,తెలుగుదేశం పార్టీ నాయకులు డా. సుంకరి రమణమూర్తి పిలుపు నిచ్చారు. శుక్రవారం మిగతా 2లో






# ఉత్తరాంధ్రను ముంచెత్తిన కరెన్సీ వరద



### -ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు అధికార, ప్రతిపక్ష అభ్యర్థుల పాట్లు



### -ఓటుకు వెయ్యి నుంచి అయిదువేలు యధేచ్ఛగా పంపిణీ-విశాఖ కేంద్రంగా ఉత్తరాంధ్రలోని అభ్యర్థులకు వందల కోట్లు సరఫరా-ఆర్థిక ఇబ్బందుల్లో అధికార పార్టీ అభ్యర్థులు.. -బడా ఫైనాన్సయర్ల వద్దకు పరుగులు

(మల్లవరపు శ్రీనివాసరావు)
సూర్య ఉత్తరాంధ్ర ప్రధానప్రతినిధి

ప్రతీ అయిదేళ్ళ కొకసారి వచ్చే ఓట్ల 'పండుగ'ను ప్రజలు ఈ పర్యాయం బాగానే చేసుకుంటున్నారు. పూర్వం ఎన్నికల ప్రచారంలో పాల్గొంటే బిర్యాని ప్యాకెట్, క్వాటర్ బాటిల్, కొది పాటి చిల్లర డబ్బులతో సరిపెట్టుకోవాల్సి వచ్చేది. అయితే ఈ ఎన్నికలు మాత్రం నిజంగా పేదోళ్ళకు నోట్ల పండుగను తీసుకువచ్చాయని చెప్పక తప్పదు. ఎన్నికల తేదీ దగ్గర పడుతుండడంతో ప్రచారాన్ని కొంత తగ్గించి కరెన్సీ నోట్ల పంపిణీకి వీలుగా వ్యూహ రచనలు చేస్తూ అనుకున్న ప్రాంతాలకు కరెన్సీ కట్టల చేరవేతపై దృష్టి సారించారు. ఇప్పటికే 90శాతం మంది అభ్యర్థులు నోట్ల కట్టల చేరవేతలో సఫలీకృతులయ్యారని చెప్పక తప్పదు. గురువారం వరకూ సాదాసీదాగా సాగిన డబ్బు పంపిణీ వ్యవహారం శుక్రవారం తెల్లవారు జాము నుంచే జోరందుకుంది. ఒక్కో నియోజకవర్గంలో ఓటుకు కనీసం 1000 నుంచి అత్యధికంగా అయిదువేల రూపాయల వంతున పంపిణీ చేస్తున్నారు. విశాఖ తూర్పు నియోజకవర్గంలోని అధికార పార్టీ అభ్యర్థి కొన్ని స్లమ్ ఏరియాల్లో ఓటుకు 5వేల వంతున పంపిణీ చేసినట్టు సమాచారం. విచ్చల విడిగా నగదు పంపిణీ జరుగుతున్నా అడ్డుకోవాల్సిన అధికారులు మిన్నకుండిపోయారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వైసీపీ నేతలు మరో అడుగు ముందుకేసి అధికారాన్ని అడ్డుపెట్టుకుని డ్వాక్రా సంఘాల రిసోర్సు పర్సన్స్ ద్వారా డ్వాక్రా మహిళలకు ఓటుకు రెండు వేల రూపాయల వంతున ఇంటింటికి వెళ్ళి మిగతా 2లో






## నమ్ముకొంటే నట్టేట్లోకే..!



### గణబాబు బాధిత నేతలెందరో
### అనుచరుడంటే ..అణచివేతే ..
### ఒక్క నేతనూ రాజకీయంగా ఎదగనీయని హిట్లర్
### పీలా నుంచి పాశర్ల వరకూ అదే వ్యథ

విశాఖపట్నం,మే 10 మేజర్‌న్యూస్:'అణచివేత అధికమైతే తిరుగుబాటు తీవ్రమౌతుంది"....చరిత్ర ఇలాంటి పాఠాలు ఎన్నో చెప్పింది.ఇప్పుడు ఇలాంటి అనుభవమే విశాఖ పశ్చిమ నియోజకవర్గ కూటమి అభ్యర్థి గణబాబు కి ఎదురౌతోంది.ఇన్నాళ్లు తన రాజకీయ ఎదుగుదలకు ...తన పదవిని కాపాడుకోడానికి నియోజకవర్గంలో ఒక్క నేతనూ ఎదగనీయకుండా చేసిన పాపం ఇప్పుడు ఆయన్ని వెంటాడుతోంది.తనను నమ్ముకొంటే రాజకీయ భవిష్యత్ నట్టేట్లోకే....అని పదేపదే నిరూపించిన నాయుడు గారి నైజం ఎన్నికల వేళ అందరూ గుర్తు చేసుకొంటున్నారు.వారసత్వంగా రాజకీయాల్లోకి వచ్చిన పెతకంశెట్టి గణబాబు పాచికలు ఈ ఎన్నికల్లో పని చెయ్యడం లేదు.తండ్రి పెతకం శెట్టి అప్పలనరసింహం సమయంలో పెందుర్తి ప్రాంతంలో అదే సామాజికవర్గానికి చెందిన పీలా మహాలక్ష్మి నాయుడు రాజకీయ భవిష్యత్ చిదిమేసిన నాటి నుంచీ ఎదిగే ప్రతీ నాయకుణ్ణీ తొక్కి పైకి వచ్చిన గణబాబు చరిత్రను గుర్తు చేసుకొని ఆయన వెంట నడిచేందుకు బెంబేలెత్తిపోతున్నారు.గణబాబు ను నమ్ముకొని రాజకీయంగా ఎదగలేక ....రాజకీయ భవిష్యత్ లేకుండాపోయిన నేతలను గమనిస్తే ఇప్పుడు మిగతా 2లో

## నర్సీపట్నంలో ఎమ్మెల్యే గణేష్‌కు ఎదురుగాలి తప్పదా?

### - ఓట్ల కోసం గణేష్ వేస్తున్న ఎత్తుగడలు ఫలించేనా.. -ఓటమి భయంతో యాగాలు పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కుటుంబం -గణేష్‌ను వెంటాడుతున్న ఓటమి భయమే కారణమా?



**విశాఖపట్నం, మే 10, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి పెట్ల ఉమా శంకర్ గణేష్ ఓట్ల కోసం భారీ ప్రణాళికలు సిద్ధం చేస్తున్నప్పటికీ ఓటమి భయం పట్టుకుందని టాక్ నడుస్తుంది. ఇప్పటివరకు నర్సీపట్నం చరిత్రలో చాలామంది నాయకులను సీక్రెట్ గా కలుస్తున్నప్పటికీ అది కలిసి వస్తాదో లేదో తెలియడం లేదు. సినిమా ఆర్టిస్టులు సాయి రామ్ శంకర్. జోగి నాయుడు ప్రచారం నిర్వహిస్తున్నప్పటికీ ప్రజల్లో పెద్ద స్పందన లేదని తెలుస్తుంది. సినిమా వారి అభిమానం ముసుగులో గల్లి గల్లికి తిప్పి తిప్పి ప్రచారం నిర్వహిస్తే ఓట్లు రావయ్యా గణేష్ సినీ నటులు ప్రచారానికి ఓట్లు రాలే కాలం పోయిందని ప్రజలు చెప్పుకుంటున్నారు ? తన హయాంలో ఐదేళ్ల పాటు సుపరిపాలన నర్సీపట్నం నియోజకవర్గంలో ప్రజలకు అందించినట్లు గణేష్ చెప్పుకుంటున్నారు. మరి ఈ అభివృద్ధి ప్రధాతకు ఓటమి భయం పట్టుకుందా ? నిజంగా అంత అభివృద్ధి చేసి ఉంటే ఎందుకు గణేష్ యాగాలు పూజలు నిర్వహిస్తూ మిగతా 2లో

# అపురూపం అప్పన్న నిజరూపం

సింహాచలం, మే 10: భక్త కోటి ఆర్తి తీరింది. అప్పన్న నిజరూపాన్ని దర్శించామన్న ఆనందంతో పరవశించి పోయారు. నరహరి నామస్మరణ తో సింహాచలక్షేత్రం మారు మోగిపోయింది. వైశాఖ శుద్ధ తదియ (అక్షయతృతీయ) పర్వదినం సందర్భంగా సింహాద్రినాధుడి నిజరూప దర్శనం నయన మనోహరంగా జరిగింది. వరాహ వదనంతో మానవ శరీరంతో సింహవాలంతో విలక్షణ మూర్తిగా కొలువు తీరిన వరాహ నారసింహుడ్ని కనులారా వీక్షించి భక్తకోటి తరించారు.

నిజరూపంలోకి ఎలా వచ్చారంటే..!

తెల్లవారు జామున సుప్రభాతంతో అర్చకులు స్వామివారిని మేల్కొలిపారు. చతుర్వేదాలు, నాలాయిర దివ్య ప్రబంధం, పురాణ ఇతిహాస పారాయణలు, జరుగు తుండగా నాదస్వర మేళ తాళాలు మిన్నంటుతుండగా అర్చక పెద్దలు స్వామివారి పై ఉన్న శ్రీగంధాన్ని, పొత్తి వస్త్రాన్ని తొలగించారు. స్వామివారికి స్నపన తిరుమంజనం జరిపించి. సుగంధ భరిత శ్రీగాంధాన్ని స్వామివారి శిరస్సు పైన హృదయంపైన ఉంచారు. ఆలయ సంప్రదాయం ప్రకారం పూసపాటి వంశీయులకు ఈఓ ఎస్. శ్రీనివాస మూర్తి, ఉత్సవ ప్రత్యేక అధికారి కె.రామచంద్రమోహన్ తొలి దర్శన భాగ్యం కల్పించారు. పూసపాటి అశోకగజపతిరాజు కుటుంబసమేతంగా తరలివచ్చి స్వామివారికి పట్టు వస్త్రాలు, గంధం చెక్క సమర్పించి దర్శనం చేసుకున్నారు. ధర్మకర్త దర్శనం అనంతరం తెల్లవారుజామున రెండున్నర గంటలకు సాధారణ భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ప్రోటోకాల్ అనుసరించి అధికార యంత్రాంగం దర్శనం చేసుకున్నారు. విశాఖ శారదా పీఠాధిపతులు శ్రీ స్వరూపా నందేంద్ర సరస్వతిస్వామీ, శ్రీస్వాత్మానందేంద్ర సరస్వతి స్వామి నిజరూప దర్శనం చేసుకున్నారు. ఏర్పాట్ల పై స్వరూపానందేంద్ర స్వామి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రశాంతమైన వాతావరణంలో భక్తులు దర్శనం చేసుకుంటున్నారని స్వామీజీ అన్నారు. అప్పన్న నిజరూపదర్శనం చేసుకున్న భక్తులంతా భాగ్యవంతులని అన్నారు.

ఉత్సాహంగా ఉల్లాసంగా చందనోత్సవం

సింహాచలేశుని నిజరూప దర్శనం ప్రశాంత మైన వాతావరణంలో జరిగింది. భక్తులంతా ఉత్సాహంగా ఉల్లాసంగా భగవన్నామస్మరణ చేసుకుంటూ సింహాద్రి అప్పన్న నిజరూప దర్శనం చేసుకున్నారు. అధికార యంత్రాంగం కూడా ప్రశాంతంగా ఉత్సవాన్ని నడిపించారు. అంత రాలయం దర్శనాలు నియంత్రించగలిగితే ఉత్సవం విజయవంతమవుతుందని ఉన్నతాధికార యంత్రాంగానికి మరోమారు అనుభవమైంది. గత ఏడాది చేదు అనుభావాన్ని సవిసూచిన అధికార యంత్రాంగం పక్క వ్యూహంతో చేసిన ఏర్పాట్లు సత్ఫలితానిచ్చాయి. సాక్ష్యాత్తు రాష్ట్ర ముఖ్య కార్యదర్శి ప్రతిష్టాత్మకంగా తీసు కుని అధికారులు, సిబ్బందితో సమావేశమై చేసిన దేశానిర్దేశంతో ఉత్సవ నిర్వహణంతా సజావుగా కొన సాగుతోంది. దేవాదాయ శాఖ కమిషనర్ సత్యనారాయణ కంట్రోల్ రూం నుండి సీసీ కెమెరాల్లో ఉత్సవాన్ని పరిశీలిస్తూ ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. రెండు వందలకు పైగా సీసీ కెమెరాల్లో మొత్తం ఉత్సవం పర్యవేక్షణ

జరుగు తోంది. కలెక్టర్, జీవీఎంసీ కమిషనర్, పోలీస్ కమిషనర్లు ఉత్సవాన్ని పర్యవేక్షిస్తు న్నారు. దేవదాయ అదనపు కమిషనర్ రామచంద్ర మోహన్, దేవస్థానం ఈఓ శ్రీనివాసమూర్తి క్షేత్రస్థాయిలో క్యులలో తిరిగి సిబ్బందిని సమాయత్తం చేస్తున్నారు. ముందుగా ప్రకటించిన విధంగానే మహా ద్వార మార్గాన్ని నియం త్రించడంలో అధికార యంత్రాంగం కఠినంగా వ్యవహరించింది. దీంతో క్యూలో వచ్చే భక్తులకు ఇబ్బంది లేకుండా సౌకర్యవంతంగా దర్శనం జరిగింది. తెల్లవారు జామున రెండున్నర గంటలకు దర్శనాలు ప్రారంభమయ్యాయి.

అర్ధగంటలో..

1500 రూపాయల టిక్కెట్టు తీసుకున్న భక్తులకు అర్ధగంటలోనూ.. 1000 రూపాయల టిక్కెట్టు తీసుకున్నావారికి గంటన్నర, 300 రూపాయల టిక్కెట్టు భక్తులకు మూడు గంటలు, ఉచిత దర్శనం భక్తులకు మరికాస్త ఎక్కువ సమయం పట్టింది. ఉదయం తొమ్మిది గంటలు దాటిన తరువాత 1500 రూపాయల టిక్కెట్టు భక్తులు బాగా తగ్గిపోయారు. దీంతో క్యూల నిర్వహణలో అప్పటికప్పుడు స్వల్ప మార్పులు చేస్తూ భక్తులకు వేగంగా దర్శనాలు చేయించారు. నీలాద్రి గుమ్మం, మహాద్వారం గేట్లకు తాళాలు వేసి క్యూలో వచ్చే భక్తులకు ఇబ్బంది లేకుండా చేయడంలో అధికారులు విజయం సాధించారు. ఎన్నికల ప్రభావం.. ఎన్నికల ప్రచార ప్రభావం చందనోత్సవంపై పడింది. శనివారంతో ప్రచారం ముగుస్తుండడంతో అభ్యర్థుల వెంట ప్రచారానికి వెళ్ళే ఒక వర్గం ఉత్సవానికి దూరమైందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. రాజకీయ హడావుడి కూడా లేకపోవడంతో భక్తులు హాయిగా నిజరూప దర్శనం చేసుకుని తరించారు.

## మత సమరస్యాన్ని కాపాడింది నేనే..!

(మొదటి పేజీ తరువాయి)

చేయడు.. కేవలం ముద్దులు మాత్రమే పెడతారు. నేను మసీదులు కూల్చేస్తానని జగన్ దుష్ప్రచారం చేస్తున్నారు. మసీదులను అభివృద్ధి చేసింది నేను. మైనారిటీలకోసం జనరల్ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేస్తాం. ముస్లిం లు అందరూ ఎన్ డి ఏ కు ఓటు వేస్తున్నారు. సమావేశానికి హాజరైన రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ముస్లిం మత పెద్దలు టీడీపీ విజయానికి కృషి చేస్తామని వెల్లడించారు. అనంతరం చంద్రబాబు నాయుడు ని ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో విశాఖ పార్లమెంట్ కూటమి ఎంపీ అబ్యర్థి శ్రీ భరత్, కూటమి ఎమ్మెల్యే అబ్యర్థులు పల్లా శ్రీనివాస్, వంశీకృష్ణ శ్రీనివాస్, విష్ణుకుమార్ రాజు, వెలగపూడి రామకృష్ణబాబు. తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్రను ముంచెత్తిన 'కరెన్సీ' వరద

(మొదటి పేజీ తరువాయి)

అందజేయడం గమనార్హం. ఇదంతా బహిరంగంగా పట్ట పగలు జరుగుతున్నా ఎన్నికల కమిషన్ అధికారులు, పోలీసులు నిస్సహాయంగా చూస్తునాన్నరన్న వాదనలు వినిపిస్తున్నాయి. ఉత్తరాంధ్ర జిల్లాల్లోని వైయస్సార్‌సీపీ అభ్యర్థులకు విశాఖ కేంద్రంగా మార్వాడీలు, బడా ఫైనాన్స్ వ్యాపారం నిర్వస్తున్న కొందరు రెడ్లు, భీమిలి ప్రాంతానికి చెందిన ఓ బడా క్షత్రియ కాంట్రాక్టర్ ద్వారా కోట్ల రూపాయల నిధులు నోటిఫికేషన్ విడుదలకు ముందుగా సమకూర్చినట్టు సమాచారం. అంతేగాకుండా అభ్యర్థులు వీరికి ఫోన్ ద్వారా పలానా వ్యక్తికి ఇంత మొత్తం ఇవ్వండంటే విశాఖలో సదరు వ్యక్తులకు సొమ్ము చెల్లింపులు జరిపినట్టు పార్టీ నేతలు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. వైసీపీ అధిష్టానం ఎన్నికల వ్యూహంలో భాగంగా నిధులను రెండు దఫాలుగా అభ్యర్థులకు అందజేస్తామని మాటిచ్చింది. అంతేగాకుండా అభ్యర్థులు తన సొంత నిధులను కూడా రెండవ దఫా నిధులు అందజేసేలోగా ఖర్చు చేయాలంటూ సూచించింది. అంతవరకూ బాగానే ఉంది. మొదటి దఫా నిధులతోపాటు తమ సొంత సొమ్మును కూడా అభ్యర్థులు ఖర్చు రెట్టించిన ఉత్సాహంతో ఖర్చు చేశారు. అధిష్టానం మాట ప్రకారం రెండవ దఫా నిధులు వస్తాయని ఆశతో ఎదురు చూస్తున్నారు. వీరికి షాక్ ఇచ్చేలా వైసీపీ అధిష్టానం నిధులు సమకూర్చలేమంటూ చేతులెత్తేసింది. ఇదిగో ఇస్తాం.. అదిగో ఇస్తాం అంటూ కాలయాపన చేస్తుండడంతో అభ్యర్థుల పరిస్తితి అగమ్యగోచరంగా మారింది. కొందరు అభ్యర్థులు ఏంచేయాలో తోచక డీలా పడ్డారు. వీరిలో కొంత మంది ఆస్తులు తాకట్టు పెట్టి సొమ్ములు సమకూర్చుకునే పనిలో బిజీగా ఉన్నారు. మరికొందమంది వ్యాపార మిత్రులను కనీసం కోటి, రెండు కోట్ల రూపాయలైనా సమకూర్చమంటూ ప్రాధేయపడుతున్నట్టు విశ్వసనీయ సమాచారం. విశాఖకు చెందిన ఓ మంత్రి తీవ్ర ఆర్థిక వత్తిడిలను తట్టుకోలేక చేతులెత్తేసినట్టు భోగట్టా. కనీసం తన వెంట తిరుగుతున్న కార్యకర్తల రోజు వారీ ఖర్చులు కూడా పెట్టుకోలేని పరిస్థితులకు దిగజారి పోయారని సొంత నేతలే చెవులు కొరుకుంటున్నారు. ఇదిలా ఉండగా తన కుమార్తె ఎమ్మెల్యే బరిలో ఉంది. కనీసం ఆ సీటునైనా ఎలాగైనా దక్కించుకుందామన్న ఆలోచనతో నియోజకవర్గం దాటి రావడానికి వెనకడుగు వేస్తున్నారని సొంతపార్టీ వారే గుసగుసలాడుకుంటున్నారు. 2019లో అప్పటి అధికారపార్టీ (టీడీపీ) అభ్యర్థులు ఏ పరిస్థితి అయితే ఎదుర్కొన్నారో 2024 సార్వత్రిక ఎన్నికల్లో అధికార పార్టీ వైసీపీ అభ్యర్థులు అదే పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నారని రాజకీయ పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. ఎలా అయినా డబ్బు పంపిణీ చేయవచ్చన్న ధీమాతో ఉన్న వైసీపీకి ఎన్నికల కమిషన్ అడ్డుకట్ట వేయడంతో ఏం చేయాలో దిక్కుతోచని పరిస్థితుల్లో రెండవ విడత డబ్బు పంపిణీని నిలిపివేసిందన్న వాదనలు ఉన్నాయి. అయితే ఇదంతా సాకు మాత్రమేనని రాష్ట్రంలో వేగంగా మారుతున్న సమీకరణాలను దృష్టిలో ఉంచుకుని అధిష్టానం సొమ్ముని కట్టడి చేస్తోందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఏదేమైనా ఆర్థికపరమైన ఇబ్బందులు అధికార పార్టీ అభ్యర్థులకు నిద్రపట్టనివ్వడం లేదన్నది నిజం.

## అరకులో స్పీడ్ తగ్గిన 'ఫ్యాన్'

(మొదటి పేజీ తరువాయి)

వేసి టికెట్ కోసం వైసిపి అధినాయకుల చుట్టూ ప్రదక్షిణలు చేశారు. అయినప్పటికీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం హుకుంపేట జెడ్పీటీసీ రేగం.మత్స్యలింగంకు టికెట్ కేటాయించింది. సిట్టింగ్ ఎమ్మెల్యేపై వచ్చిన వ్యతిరేకత కారణంగా పలు తర్జనభర్జనల తర్వాత అనేక సామాజిక, రాజకీయ, సమీకరణలు, అంచనాలు వేసుకుని రేగం.మత్స్యలింగంను అరకు లోయ ఎమ్మెల్యే అభ్యర్థిగా వైసిపి ప్రకటించింది. అప్పటినుంచి అరకులోయ నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పరిస్థితి మరింతగా దిగజారింది. అంతేకాకుండా వైసీపీలో చాప కింద నీరులా వర్గ విభేదాలు కూడా ఏర్పడ్డాయి.గతంలో పట్టు సాధించిన అధికార వైసీపీకి ఈసారి పరిస్థితులు అంతా అనుకూలంగా లేవనే చెప్పాలి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేస్తామని, అధిష్టానం ఆదేశాలు పాటిస్తామని ఈ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గిరిజనులు బహిరంగంగా ప్రకటనలు గుప్పిస్తున్నప్పటికీ వై ఎస్ ఆర్ సి పి అసెంబ్లీ అభ్యర్థి ఓటమి కోసం పావులు కదుపుతున్నట్టు విశ్వసనీయంగా తెలిసింది. ఇక అరకులోయ అసెంబ్లీ అభ్యర్థి రేగం.మత్స్యలింగం వైసీపీ నాయకులు, కార్యకర్తలను ఒకే తాటిపైకి తీసుకు రావడంలో పూర్తిగా విఫలమయ్యారని విపిప వర్గం నాయకులు, కార్యకర్తలు చెప్పుకుంటున్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి కొద్ది మందిని మాత్రమే తన వెంట తిప్పుకుంటూ, వైసిపి ఆవిర్భావం నుంచి జెండా మోసిన కార్యకర్తలను, నాయకులను పక్కనపెట్టి పట్టించుకోకపోతుండడంతోనే వైసీపీ శ్రేణులు ఆగ్రహంతో ఉన్నాయి. ఇంకా ఎన్నికలకు రెండు రోజులు మాత్రమే గడువు ఉన్నప్పటికీ రేగం.మత్స్యలింగం మాత్రం తనదైన శైలిలో కొంతమందిని దగ్గర చేసుకుని, మరి కొంతమందిని దూరం చేసుకుని ఎన్నికల ప్రచారం సాగిస్తున్నారు. సామాజిక వర్గం ఓట్లు అరకులోయ పరిసర ప్రాంతంలో ఎక్కువ శాతం ఉన్నాయన్న కారణంతో ఎమ్మెల్యే అభ్యర్థి మిగిలిన వర్గాలతో అంటి ముట్టనట్టు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో అసంతృప్తితో ఉన్న పలువురు వైసిపి నేతలు, కార్యకర్తలు పూర్తిస్థాయిలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విజయానికి పనిచేయడం లేదని కథనాలు ఇక్కడ వినిపిస్తున్నాయి. అంతేకాకుండా నియోజకవర్గంలో వైసిపి ప్రచారంలో పూర్తిగా వెనుకబడిందని ప్రజలు చర్చించుకోవడం కనిపిస్తోంది. ఇక నియోజకవర్గంలో ప్రతిపక్ష పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులు చురుకుగా ప్రచారం సాగిస్తూ వైసిపి అభ్యర్థికి వణుకు పుట్టిస్తున్నారు. ఈ నియోజకవర్గంలో 17 మంది గిరిజన అభ్యర్థులు పోటీ చేస్తుండగా, వీరిలో ప్రధాన పార్టీలకు చెందిన అభ్యర్థులు ముగ్గురు, ఇతర పార్టీలకు చెందిన అభ్యర్థులు ఇద్దరు, మరో 12 మంది అభ్యర్థులు ఎన్నికల పోటీలో ఉన్నారు.ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థుల్లో ఒకే సామాజిక వర్గానికి చెందిన ముగ్గురు అభ్యర్థులు పోటీలో ఉన్నారు.రేగం.మత్స్యలింగం అదే సామాజిక వర్గానికి చెందిన వారు కావడంతో ఓట్లు భారీగా చీలి పోయి ఓటమి చవిచూసే అవకాశం ఎక్కువగా ఉందని రాజకీయ విశ్లేషకులు వాదిస్తున్నారు. పోటీలో ఉన్న వైసీపీ అభ్యర్థి రేగంకు పరిస్థితులు అనుకూలంగా లేవని చెబుతున్నారు.

### చంద్రబాబు బంధువులకుపి.ఎమ్మెల్యే టిక్కెట్లు ఇవ్వలేదా..!

**విజయనగరం బ్యూరో, మే10:** మేజర్‌న్యూస్: ఈసీ పై తమ అక్షేపన, నిరసన తెలియ చేస్తున్నామని రాష్ట్ర మంత్రి బొత్స అన్నారు. శుక్రవారం విజయ నగరంలో అయన మీడియా సమావేశంలో మాట్లాడారు. దుర్మార్గపు ఆలోచనలతో పిర్యా దు చేసేవాళ్ళు చేస్తూనే ఉంటారు, కానీ ఈసీ ప్రజల కష్ట నష్టాలను వివేచన చేయాల్సిన బాధ్యత ఉండదా అని ప్రశ్నించారు. డిబీటీ నగదు బదిలీను అడ్డుకోవడం ద్వారా పేద విద్యార్థులు, మహిళలు, రైతులకు అన్యాయం జరుగుతోందన్నారు. మీ భూమి మీది కాదు అంటూ ఈనాడు పత్రికలో వచ్చిన యాడ్ ను ఉటంకించిన బొత్స, రామోజీ రావు పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. డబ్బు కోసం గడ్డి కరవడమనే పత్రికా స్వేచ్ఛ అంటూ బొత్స రామోజీ రావుని ఉద్దేశించి ప్రశ్నించారు. ఇక చంద్రబాబు వ్యాఖ్యలపై మండిపడ్డ బొత్స రాజకీయాల్లో ఉన్న వాళ్ళు ఎవడబ్బ సొమ్ము, ఎవడమ్మ సొమ్ము అనే భాషను వాడొచ్చా అంటూ ఏద్దేవా చేశారు. 40 ఏళ్ళ రాజకీయ జీవితంలో ఎన్నడూ ఇటువంటి దిగజారుడు రాజకీయాలు చూడలేదుని ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబు ఆయన కొడుకు లోకేష్, బామ్మర్ది, బామ్మర్ది అల్లుడు . వీరంతా కుటుంబం సభ్యులు కాదా వీళ్ళు రాజకీయాల్లో లేరా అంటూ ప్రశ్నించిన బొత్స, వాళ్లంతా దైవ శంభూతులా, మీకున్నదేమిటీ, మాకు లేనిదేమిటీ అంటూ చంద్రబాబు పై ధ్వజ మెత్తారు. తన కుటుంబంను ఎత్తి చూపుతావా అంటూ ఏద్దేవా చేశారు. చంద్రబాబు మరచిపోయావా అని ప్రశ్నించిన బొత్స చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడే కదా..తాను ఎంపీగా గెలిచింది, తన భార్య జెడ్పి చైర్మన్ అయింది, తాను, తమ్ముడు ఎమ్మెల్యేలు గా గెలిచిన విషయాన్ని గుర్తు చేసుకోవాలన్నారు. అలాగే చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడే కదా.. ఆయన కొడుకు ఎమ్మెల్యే గా ఓడిపోయింది, ఆయన బామ్మర్ది అల్లుడు ఎంపీగా ఓడిపోయిందని దెప్పి పొడిచారు. తమ కుటుంబం ఎప్పుడూ నామినేషన్ పదవుల్లోకి రాలేదని, ప్రజా స్వామ్యబద్ధంగా ఎన్నికల్లో పోటీ చేస్తున్నామన్నారు. ఎవరి పని అయిపోద్దో జూన్ 4న తేలుతుంది లే అంటూ చంద్రబాబుకి సూటిగా సమాధానం ఇచ్చారు. ఎవరైనా సమాజానికి సేవ చేయాలే గానీ సామాజిక వర్గానికి కాదని, చంద్రబాబు తాను సమాజాన్ని వదిలేసి, తన సామాజిక వర్గానికి సేవ చేయడం మొదలు అదేవిదంగా సమాజం బాధ్యత లేకుండా నిర్లజ్జగా రాతలు రాసే విలువల్లేని పత్రికా యాజమాన్యాలకి రానున్న రోజుల్లో తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ల్యాండ్ టైటిల్ ఆర్డినెన్స్ పైన కుట్ర పూరితంగా ప్రజలని తప్పుదోవ పట్టిస్తున్న చంద్రబాబు కేంద్రం ఇచ్చిన ఏ ఆర్డినెన్స్ పై మొన్నటి సభల్లో ఎందుకు ప్రధాని మోదీని ప్రశ్నించలేదని ధ్వజమెత్తారు.

## ఎన్ఆర్ఈజీఎస్ కూలీలతో వైసిపి నాయకులు



పరవాడ మే 10 మేజర్ న్యూస్:ఆంధ్రప్రదేశ్లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం విధులతో వంద రోజులు పని దినాలు కల్పిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్ అని వైసిపి సీఈసీ సభ్యులు పైలా శ్రీనివాసరావు అన్నారు శుక్రవారం స్థానిక పంచాయతీకి చెందిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా చెరువులో మట్టి తవ్వకాలు చేపడుతున్న కూలీల వద్దకు వెళ్లి సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా రాష్ట్ర సి ఈ సి సభ్యులు పైల శ్రీనివాసరావు , జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రాము నాయుడు , పరవాడ ఉప సర్పంచ్ బండారు రామారావు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు కు అధిక ప్రాధాన్యత ఇస్తున్న పార్టీ వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అని, ప్రతి సంక్షేమ పథకాలు మహిళల ఖాతాలు లో వేస్తున్నారని చెప్పుకొచ్చారు. పెందుర్తి వై.ఎస్.ఆర్.సి.పి అసెంబ్లీ అభ్యర్థి గా అన్నంరెడ్డి అదీప్ రాజ్ ను, అనకాపల్లి పార్లమెంట్ అభ్యర్థి గా పోటీ చేస్తున్న బూడి ముత్యాల నాయుడు ని మే 13 న జరగబోయే ఎన్నికల్లో ఎంపీ, ఎమ్మెల్యే ఓటును ఫ్యాన్ గుర్తు పై వేసి అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని కోరారు. పేద ప్రజలకు మేలు చేసే ప్రభుత్వం వైయస్సార్ పార్టీ అని, ప్రతి పేదవాడికి అనునిత్యం పథకాలు అందించి ఆదుకుంటున్న ప్రభుత్వం వైయస్సార్ ప్రభుత్వం. మీ కుటుంబంలో మేలు జరిగితేనే నాకు ఓటు వేయండి అని అభ్యర్థించిన ఏకైక నాయకుడు మన జగనన్న అని ఈసారి కూడా మన ఎమ్మెల్యే అభ్యర్థి అదీప్ రాజ్ ని గెలిపించి జగనన్నకు గిఫ్ట్ గా ఇవ్వాలని కోరారు. సమస్యలు ఉంటే అదీప్ రాజ్ దృష్టికి తీసుకువెళ్లి త్వరితగతిలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజల వద్దకు వెళుతుంటే జగన్మోహన్ రెడ్డి దయవల్ల మాకు చాలా పథకాలు వచ్చాయంటూ లబ్ధి దారులు ఎదురు వచ్చి చెప్పడం ఎంతో ఆనందం ఇస్తోందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కోన రామారావు, మండల జె సి ఎస్ కన్వీనర్ వెన్నెల సన్యాసిరావు, పరవాడ వార్డు మెంబెర్ లు పైల హరీష్, పైల వెంకటరావు, వర్రీ రమేష్, చుక్క వెంకట లక్ష్మీ, వైయస్సార్ టి యు సి జనరల్ సెక్రెటరీ పైల పైడం నాయుడు, పైల ఈశ్వరరావు, పైల అప్పారావు, చీపురుపల్లి శ్రీనివాసరావు, పైల ప్రసాద్, చుక్క శివ, బొంకులదిబ్బ యూత్ సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్ర ద్రోహి బొత్సను చిత్తుగా ఓడించాలి

(మొదటి పేజీ తరువాయి)

పాలవలస లోని తన స్వగృహంలో రమణమూర్తి మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ అధికారంలోకి వచ్చి రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిందన్నారు. యువతకి ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లేకుండా నిర్వీర్యం చేశారన్నారు. విశాఖపట్టణాన్ని రాజధానిగా ఏర్పాటు చేస్తాను అని సీ ఎం జగన్ మోహన్ రెడ్డి అనడం వెనుక పెద్ద కుట్ర దాగి ఉందన్నారు. విశాఖపట్టణం రాయల సీమ పెత్తందార్ల ఆకృత్యాలకు అడ్డగా మారిపోయిందని వ్యాఖ్యానించారు. వారి యొక్క భూ ఆక్రమణాలు,హింసాత్మక చర్యలను కొనసాగించడానికే రాజధానిగా చేయడం జరుగుతుందన్నారు. చిత్తశుద్ధి ఉంటే రాజధానిని ఏర్పాటు చేస్తూ నాయకత్వం, అధికారం రెండూ స్థానికులకు అప్పజెప్పగలరా? అని సవాలు విసిరారు.ముఖ్యంగా వైసీపీకి చెందిన బొత్స సత్యన్నారాయణ ఉత్తరాంధ్ర ప్రాంతమైన విజయనగరం జిల్లా ప్రజల మనోభావాలకు తూర్పు కాపు సెంటిమెంట్ ను బూచిగా చూపించి ఎన్నాళ్ళు ఎన్నికల్లో గెలిచారన్నారు. కేవలం వారి కుటుంబ సభ్యులు, వారి బినామీలకే తప్ప ఇతర వ్యక్తులు రాజకీయ ఉన్నత పదవుల్లో లేకుండా బొత్స అణగదొక్కేశారన్నారు. బొత్స సత్యన్నారాయణ ఉత్తరాంధ్ర కాపు సామాజికవర్గ ఓటర్లు ను, సెంటిమెంట్ ను వాడుకునిసాధారణ పీ ఏ సీ ఎస్ అధ్యక్షులు స్థాయి నుంచి ఏపీ పీ సీ సీ చీఫ్ గా ఎదిగారన్నారు. ఒకానొక దశలో సీ ఎం పదవిని కూడా పొందే స్థాయికి ఎదిగిన బొత్స అదే కాపు సామాజిక వర్గ రాజకీయ సాధికారతను ఘోరంగా దెబ్బతీస్తూ, కాపుల నాయకత్వాన్ని ఒక ప్రణాళిక బద్ధంగా నిరోధించారన్నారు. ఇలాంటి ద్రోహిని ఈ సార్వత్రిక ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలని కోరారు. ఉత్తరాంధ్ర ప్రాంత అభివృద్ధికి కోసం అనేక నిధులను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నుంచి బొత్స తీసుకొొచ్చి తుతూమంత్రంగా పనులు చేసి నిధులు కాజేశారంటు విమర్శించారు. ముఖ్యంగా చీపురుపల్లి నియోజకవర్గంలో తాగు, సాగునీరులాంటి మౌళిక సదుపాయాల కల్పనలో ఆయన ఘోరంగా విఫలమయ్యారన్నారు. వేల హెక్టార్లకు సాగు నీరు అందించే గడిగెడ్డ రిజర్వాయరును తోటపల్లి కాలువకు అనుసంధానం చేసే ప్రక్రియ ప్రభుత్వం ఆలోచించినా సరే జిల్లా మంత్రిగా బొత్స సత్యన్నారాయణ పట్టించుకునే పాపనికి పోలేదని ఆరోపించారు. ఈ ప్రాంతానికి పెద్ద ఉపాధి దిక్కయిన గరివిడి ఫెర్రో ఎల్లాయిస్ ఫ్యాక్టరీ మూత పడటానికి బొత్స ప్రధాన కారకుడన్నారు. ఇటువంటి వ్యక్తిని మరలా గెలిపిస్తే ఇటు ఉత్తరాంధ్ర అభివృద్ధి, అటు సామజిక వర్గ అభివృద్ధికి తీవ్ర విఘాతం కలుగుతోందని హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రజలంతా వాస్తవాలను గమనించి ఓటర్లంతా బొత్సను ఓడించాలన్నారు. అదే సామజిక వర్గానికి చెంది వ్యక్తిత్వం ఉన్న నాయకులను ఎన్నుకోవాలని సూచించారు. బొత్స విద్యా శాఖ మంత్రిగా ఉండి కూడా ఉత్తరాంధ్ర విశ్వ విద్యాలయాలకు కనీసం ఈ ప్రాంత ఆచార్యులపై అభిమానం, బాధ్యత లేకుండా స్థానికేతర ఆచార్యులను వైస్ ఛాన్సలర్ లుగా నియమించడం పట్ల బొత్సకు ఈ ప్రాంతం పై ఎంత అభిమానం ఉందో ఇట్టే అర్థమవుతుందన్నారు.ముఖ్యంగా ఉత్తరాంధ్ర అభివృద్ధిని కోరే తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థులను ఎన్నుకోవాలని కోరారు.

## నమ్ముకొంటే నట్టేట్లోకే....

(మొదటి పేజీ తరువాయి)

ఆయన వెంట నడిచే నేతలు,కార్యకర్తలు ఎందుకు తగ్గిపోయారో ఇట్టే అర్థమైపోతుంది.

పీలా మహాలక్ష్మి నాయుడు : దివంగత పీలా మహాలక్ష్మి నాయుడు పేరు తెలియని వారు పెందుర్తిలో ఎవ్వరూ వుండరు.ఒకప్పుడు లిక్కర్ సామ్రాజ్యాన్ని ఉత్తరాంధ్రా లో దాదాపుగా శాసించిన పీలాను గణబాబు తండ్రీకొడుకులిద్దరూ కలిసి తొక్కేశారని ఇప్పటికీ చెప్పుకొంటారు.ఆర్థికంగా బలమైన నేతగా అప్పట్లో వున్న పీలా మహాలక్ష్మి నాయుడు కు పదవులు రాకుండా అడ్డుకొన్నారనేది పాత తరం నేతలకు తెలిసిన బహిరంగ రహస్యం .

గంత కోరు మాధవరావు : నరవసర్పంచిగా పని చేసిన గంత కోరు మాధవరావు చివరి శ్వాస వరకూ గణబాబు కుటుంబానికి నమ్మకస్తుడిగా వున్నారు.ప్రతీ ఎన్నికల్లోనూ గణబాబు కోసం కష్టపడి పనిచేసేవాడు.గంత కోరు మాధవరావు పెద్ద స్థాయి నాయకుడు అవుతాడని అందరూ అనుకునేవారు.కాలపు సామాజికవర్గానికి చెందిన ఈయన ఎదిగితే ఎక్కడ పోటీ అవుతాడోనని రాజకీయంగా ఎదగనివ్వలేదనేది ప్రధాన ఆరోపణ .

దాడి తాతారావు : గవర సామాజికవర్గానికి చెందిన బలమైన సీనియర్ నాయకుడు.గణబాబు తండ్రి కాలం నుంచి వారి కుటుంబాన్ని ,పార్టీని నమ్ముకొని వున్నారు.ఎదో ఒక నామినేటెడ్ పదవి వస్తుందని ఎంతో ఆశ పడ్డారు.ఆ ఆశ నెరవేరకుండానే కాయలం చేశారు.

పాశర్ల ప్రసాద్ : సింహాచలం ప్రాంతానికి చెందిన సీనియర్ నాయకుడు.గణబాబు కి చిన్ననాటి నుంచీ ప్రాణ స్నేహితుడు.గణబాబు తో పాటే రాజకీయ జీవితాన్ని ప్రారంభించాడు.కానీఈ కాపు సామజిక వర్గానికి చెందిన నేతను ఎక్కడ ఎదగనీయలేదు.అడివివరం సర్పంచిగా సొంతంగానే గెలిచాడు.ఎక్కడ తనకు పోటీ వస్తాడోనని అడుగడుగునా పార్టీ లో ఎదగనీయకపోవడంతో విసుగు చెంది ఇటీవలే కాంగ్రెస్ పార్టీలో చేరారు.వెళ్లేముందు గణబాబు పై ఒక రేంజ్ లో విమర్శలు చేశారు.

పెంటకోట త్రినాధ్: కంచరపాలెం ప్రాంతంలో బలమైన నాయకుడు ఈయన భార్య గతంలో కార్పొరేటర్ గా చేశారు.టీడీపీ లో జిల్లా స్థాయి నాయకుడుగా గుర్తింపు పొందారు.గణబాబు పేరు చెబితే చాలు ఈయన మండిపడిపోతారని ఈ ప్రాంతంలో చెప్పుకొంటారు.పెంటకోట త్రినాధ్ కట్టుకొన్న ఒక బిల్డింగ్ విషయంలో గణబాబు పెట్టిన ఇబ్బందులను ఆయన జీవితములో మర్చిపోరని ఇక్కడ తెలుగుదేశం నేతలు అంటుంటారు.యాదవ సామాజికవర్గానికి సీనియర్ నాయకుడు భరణికాన రామారావు కూడా గణబాబు బాధితుడే అంటుంటారు.ఈయనకు తప్పుడు సలహాలు ఇచ్చి రాజకీయ టపాడడుగులు వేసేలా చేసారని సన్నిహితుల వద్ద వాపోతుంటారట.వేపగుంట మాజీవ సర్పంచ్ దివంగత గంటల పెంటారావు దీఅదే వ్యథ.తెలుగుదేశం అనుబంధ కార్మిక సంఘం టీ ఎన్ టీ యూ సి నాయకుడు దేవర అప్పలరాజూ గణబాబు వైఖరితో విసుగు చెంది ఇటీవలే వైసీపీ లో చేరారు.ఇలా చెప్పుకొంటూ పోతే ఈ జాబితా చాంతాండంత పెరిగిపోతుంది .తనను నమ్ముకొన్న వారిని పైకి తీసుకురాకపోయినా పర్వాలేదు కానీ రాజకీయ భవిష్యత్ కి సమాధి కట్టే ఇలాంటి నేత ను ఎలా నమ్మాలని ఇప్పటికే చాలామంది నేతలు వాస్తవం తెలుసుకొని గణబాబు కి దూరం ...దూరం ..అంటున్నారట.

## నర్సీపట్నం నియోజకవర్గంలో ఎమ్మెల్యే గణేష్‌కు ఎదురుగాలి తప్పదా ?

(మొదటి పేజీ తరువాయి)

ఉంటున్నారని ప్రజలు అంటున్నారు. గణేష్ హయాంలో సగం సగం పనులు తప్ప ఎవరికీ పెద్ద మేలు చేయలేదని సంక్షేమ పథకాలు గెలిపిస్తాయని ధీమాతో ప్రజలందరినీ దూరం చేసుకుంటున్నారని పలువురు విమర్శిస్తున్నారు. విజయం చేకూరుతుందనే నమ్మకంతో నమ్మిన వారిని సైతం పక్కకి నెట్టారు అని అంటున్నారు గణేష్ అసలు నైజం ఎవరికి తెలియదని ఇప్పుడునైజం బయటపడిందని అంటున్నారు. . నాలుగు మండలాలలో వైసిపి పార్టీకి తీవ్ర వ్యతిరేకత రావడంతో గణేష్ కు అసహనం మొదలైందని అంటున్నారు. చాలామంది ఎన్నికలలో ఇచ్చే తాయిలాల కోసం వెనకాల తిరుగుతున్నారు తప్ప పార్టీ మీద అభిమానంతో విశ్వాసంతో కాదని అంటున్నారు. చుట్టూ ఉన్న కొంతమంది తప్పుడు సలహాలు ఇస్తూ గెలిచేస్తామని ధీమాలో అందరినీ తృణీకరిస్తున్నారు అని అంటున్నారు. సంక్షేమ పథకాలే గెలిపిస్తాయి అనుకుంటే ఇతర పార్టీలకు ఎందుకు అంత మైలేజ్ వస్తుందని గ్రామాల గ్రామాలకు సైతం ఇతర పార్టీలోకి వెళ్ళిపోతున్నారని ప్రజలు అంటున్నారు. గణేష్ వ్యవహార శైలితో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని. ఏదైనా పనికి రోజులు తరబడి తిప్పుకుంటూ మొఖం చాటేస్తున్నారని పలువురు అభిప్రాయపడుతున్నారు. సంక్షేమ పథకాలు మాట ఎలా ఉన్నా రాష్ట్రంలో దోపిడీ అరాచకాలు అధోగతి అయిందని ఇలాంటి పరిస్థితుల్లో వైసిపి పార్టీకి ఓటు వేయు రాదని ప్రజలు నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తుంది. ఇలాంటి పరిస్థితుల్లో నర్సీపట్నం నియోజకవర్గంలో వైసీపీకి ఎదురు గాలి తప్పదని మేధావులు అంటున్నారు. ఎమ్మెల్యే గణేష్ పైన వైసిపి పార్టీ పైన చాలా వర్గాలు దూరం అయ్యాయి అని అంటున్నారు. ఎమ్మెల్యే వెనకాల తిరుగుతున్న ఎంతోమంది అనుచరగాను నిరుత్సాహంలో ఉన్నారని తప్పని పరిస్థితుల్లో వెనుకాల తిరుగుతున్నామని అంటున్నారు ఇటీవల కాలంలో వైసీపీ పార్టీ నుండి ఇతర పార్టీలకు చాలా మది నాయకులు కార్యకర్తలు వలసలు వెళ్లిపోయారని అంటున్నారు. రెండు రోజుల్లో ఎన్నికలు జరుగుతున్న పరిస్థితుల్లో చాలామంది కార్యకర్తలు నాయకులు గణేష్ కు దూరంగానే ఉన్నారు. సీనియర్ నాయకులను ఐదు సంవత్సరాలు దూరం పెట్టి ఎలక్షన్ లో మధ్యవర్తుల ద్వారా సీనియర్ నాయకులను కలుపుకున్నారు. వారిని కలుపుకున్నప్పటికీ అవసరం తీరాక వదిలేస్తాడు అనే నానుడి ప్రజల్లో ఉంది. పట్టణంలోనూ మండలాలలోనూ సైతం ఎమ్మెల్యే గణేష్ కు తీవ్ర వ్యతిరేకత ఉందని ఓటమి తప్పదని పలువురు మేధావులు అభిప్రాయపడుతున్నారు

## 12 వ వార్డు లో కరపత్రాలను అందజేసిన సందకరత్నం

ఆరిలోవ, మే 10( మేజర్ న్యూస్ ) జీవీఎంసీ 12వ వార్డు లో వైసిపి విశాఖ జిల్లా బీసీ కమిటీ, మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి, మాజీ శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి సింహాచలం దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ మెంబర్ సందకరత్నం ఆధ్వర్యంలో ఆరిలోవ 35 వ బూత్ పరిధిలో ఎన్నికల ప్రచారం జోరు అందుకుంది. వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎం వివి సత్యనారాయణ ను, పార్లమెంట్ అభ్యర్థిగా బొత్స ఝాన్సీ ని అత్యధిక మెజార్టీతో గెలిపించి జగన్మోహన్ రెడ్డిని మళ్లీ సీఎం చేయాలంటూ నాయకులు కార్యకర్తలతో కలిసి ఇంటింటికి కరపత్రాలను సంధకరత్నం అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## నేటి సాయంత్రం నుంచి ప్రచారాలు నిలుపుదల

### అభ్యర్థులతో జరిగిన సమావేశంలో జిల్లా ఎన్నికల అధికారి డా.ఎ. మల్లికార్జున

### 12, 13 తేదీల్లో పత్రికా ప్రకటనలకు ఎంసీఎంసీ అనుమతి తప్పనిసరి అని ఉద్ఘాటన



విశాఖపట్టణం, మే 10 ః ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం 11వ తేదీ సాయంత్రం 6.00 గంటల నుంచి ప్రచారం నిలుపుదల చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా. ఎ. మల్లికార్జున అభ్యర్థులకు సూచించారు. ప్రతి ఒక్కరూ తప్పకుండా ఎన్నికల ప్రవర్తనా నియమావళికి లోబడి వ్యవహరించాలని పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. పోలింగ్ ముగియడానికి 48 గంటల ముందు నుంచే సైలెంట్ పరియడ్ అమల్లోకి వస్తుందని, ఆ సమయంలో లౌడ్ స్పీకర్లు ఉపయోగించి ఎలాంటి రాజకీయ ప్రచారాలు చేయడానికి వీలులేదని స్పష్టం చేశారు. 144 సెక్షన్ అమల్లో ఉంటుంది కావున నలుగురు కంటే ఎక్కువ మంది తిరగడానికి వీలుండదని గుర్తు చేశారు. దీన్ని పరిగణనలోకి తీసుకొని పోటీ చేయు అభ్యర్థులు జాగ్రత్తలు వహించాలని సూచించారుస్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో పోటీ చేయు అభ్యర్థులతో శుక్రవారం సాయంత్రం జిల్లా ఎన్నికల అధికారి ప్రత్యేకంగా సమావేశమయ్యారు. చివరి 72 గంటల్లో పోలింగ్ పరమైన ఏర్పాట్లు, సైలెంట్ పిరియడ్లో అనుసరించాల్సిన విధానాలపై సూచనలు చేశారు. పోలింగ్ ముగియడానికి 48 గంటల లోపు సంబంధిత నియోజకవర్గంలో బయట వ్యక్తులు ఉండడానికి వీలులేదని స్పష్టం చేశారు. 72 గంటల కాలంలో పోలీసు బృందాలు, ఎంసీసీ బృందాలు పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో ఉన్న లాడ్జిలు, హోటళ్లు, కల్యాణ మండపాలు, ఫంక్షన్ హాళ్లు తనిఖీ చేస్తాయని గుర్తు చేశారు. అనుమానిత వ్యక్తులు, బయట వ్యక్తులు ఉంటే ఎంసీసీ నిబంధనలను అనుసరించి చర్యలు తీసుకుంటారని అభ్యర్థులకు తెలియజేశారు. రాజకీయ పరమైన బోర్డులు, పోస్టర్లు తొలగించాల్సి ఉంటుందని చెప్పారు. పోలింగ్ ఏజెంట్ల వివరాలను నిర్ణీత సమయంలోగా పీవోకు అందజేయాలని అభ్యర్థులకు సూచించారు. ఒపీనియ్ పోల్స్ కండక్టు చేయడానికి వీలులేదని స్పష్టం చేశారుపోలింగ్ రోజున కేంద్రానికి 200 మీ.ల పరిధిలో ఇతర వ్యక్తులు ఎవరూ ఉండరాదని చెప్పారు. 200 మీ. పరిధిలో రాజకీయ పార్టీలకు చెందిన వారు బూత్ పెట్టుకోవచ్చని అయిత అందులో ఒకరికి మించి ఉండానికి వీలులేదని పేర్కొన్నారు. రాజకీయ పార్టీల అభ్యర్థులు 1o2, స్వతంత్ర అభ్యర్థులైతే 1o1 చొప్పున వాహనాలను వినియోగించుకోవచ్చున్నారు. 100 పరిధిలో యంత్రాంగం తరఫున హెల్ప్ డెస్కు ఏర్పాటు చేస్తామని అందులో బీఎల్వో అందుబాటులో ఉండి సహకారం అందిస్తారని పేర్కొన్నారు. దానికి సమీపంలోనే వైద్య శిబిరం ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఇప్పటికే 94 శాతం ఓటరు స్లిప్పను పంపిణీ చేశామని, మిగిలినవి ఈ రోజు సాయంత్రం లోగా అందజేస్తామని పేర్కొన్నారు. అనుకోని కారణాల వల్ల ఓటరు స్లిప్ తీసుకోని వారు ఓటరు జాబితాలో పేరు ఉంటే పోలింగ్ రోజు స్లిప్ తీసుకొని నేరుగా ఓటు హక్కు వినియోగించుకోవచ్చని స్పష్టం చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద అన్ని రకాల ఏర్పాట్లు చేశామని, మౌలిక సదుపాయాలు కల్పించామని గుర్తు చేశారు.మే 13న ఆర్జిత సెలవు ఉంటుందని ప్రభుత్వ, ప్రయివేటు రంగాల్లో పని చేసే ఉద్యోగులు, కార్మికులు ఆ రోజు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి సూచించారు. ఆయా రంగాలు ఈ విషయాన్ని గమనించి ఉద్యోగులకు, కార్మికులకు అనుమతి ఇవ్వాలని చెప్పారు. మే 12, 13వ తేదీల్లో పత్రికల్లో ప్రచురించాలి అనుకునే ప్రకటనలకు జిల్లా ఎంసీఎంసీ నుంచి తప్పనిసరిగా ముందస్తు అనుమతి తీసుకోవాలని లేనియెడల ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నియోజకవర్గ సాధారణ పరిశీలకులు అమిత్ శర్మ మాట్లాడుతూ మే 13న పండగ వాతావరణంలో ఎన్నికల ప్రక్రియ జరగడానికి అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా యంత్రాంగం నుంచి పటిష్ట ఏర్పాట్లు చేశారని, ఎన్నికలు విజయవంతంగా జరుగుతాయని విశ్వసిస్తున్నానని పేర్కొన్నారుసమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి కె. మోహన్ కుమార్, ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ముత్తంశెట్టి కి శిష్టకరణాల సంఘీభావం

తగరపువలస, మే 10, మేజర్ న్యూస్ : భీమిలి నియోజకవర్గం తగరపువలసలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో వైయస్సార్సీపీ విశాఖపట్నం మహిళా ప్రధాన కార్యదర్శి డబ్బీరు ప్రశాంతి పట్నాయక్ ఆధ్వర్యంలో జరిగిన శిష్టకరణాల ఆత్మీయ సమావేశం లో సభ్యులు భీమిలి నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావు కు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి గడపకు సంక్షేమ ఫలాలు అందిస్తున్న జగన్ కు అండగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.సంక్షేమ సారధి, అభివృద్ధి ప్రధాత అయిన జగన్ మోహన్ రెడ్డి ని అన్ని చోట్ల ఆదరిస్తున్నారని పేర్కొన్నారు. విశాఖపట్నం వైఎస్సార్సీపీ మహిళా ప్రధానకార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ శిష్టకరణ సంఘం మహిళా విభాగం అధ్యక్షురాలు డబ్బీరు ప్రశాంతి పట్నాయక్ మాట్లాడుతూ విశాఖపట్నం అభివృద్ధికి కంకణం కట్టుకుని ఉన్న జగన్మోహన్ రెడ్డిని మరోసారి సీఎం గా చేసుకుని ఉత్తరాంధ్ర ని అభివృద్ధి చేసుకుందామన్నారు. ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీలక్ష్మి ని, ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావు ను అఖండ మెజారిటీ గెలిపించాలని కోరారు. ఏపీ శిష్టకరణ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్పర్సన్ కే. అనూష పట్నాయక్ మాట్లాడుతూ శిష్టకరణ సామాజిక వర్గానికి ఓబీసీ సాధన విషయం లో సంపూర్ణ సహకారం అందిస్తున్న వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ధన్యవాదములు తెలుపుతూ ఈ ఎన్నికల్లో వైసీపీ గెలుపు తథ్యమన్నారు. వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి మంత్రి రాజశేఖర్ మాట్లాడుతూ అన్ని వర్గాల అభ్యున్నతి కి పాటుపడుతున్న జగన్ మోహన్ రెడ్డి కి మళ్ళీ పట్టం కట్టాలన్నారు. ఈ కార్యక్రమం లో కార్పొరేషన్ డైరెక్టర్ కే. చంద్రమౌళి,అఖిల భారత శిష్టకరణ సంఘం అధ్యక్షులు కే. వెంకటేశ్వర బెనర్జీ, రాష్ట్ర సంఘం అధ్యక్షులు ఎస్. ఎన్. కే. మహంతి, ప్రధాన కార్యదర్శి ఆరికతోట చంద్రమౌళి, ఇతర నాయకులు గోవింద్, కే. శంకరరావు,ఎస్. శ్రీనివాసరావు, ఎస్. దుర్గా పట్నాయక్,ప్రదీప్ పట్నాయక్, సురేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఫ్లాగ్ మార్చ్ నిర్వహించిన పోలీసులు



పాయకరావుపేట మే 10 మేజర్ న్యూస్:సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పాయకరావుపేట సీ.ఐ పి.అప్పలరాజు,ఎస్.ఐ జోగారావు ఆధ్వర్యంలో పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. పాయకరావుపేట,మంగవరం,పాల్తేరు, ఈదటం,రాజవరం,శ్రీరాంపురం,వెంకటనగరం గ్రామాల్లో నిర్వహించిన పోలీస్ కవాతులో కేంద్ర బలగాలకు సంబంధించిన 90 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మన పోరాటం 9వ పాట

## చంద్రబాబు చేతుల మీదుగా విడుదల



విశాఖపట్నం : మేజర్ న్యూస్,తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును శుక్రవారం ఉదయం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాంనగర్లో తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ కలుసుకున్నారు. ఈ సందర్భంగా " మన పోరాటం " 9వ పాటను విడుదల చేశారు. ఈ సందర్భంగా రామ్ మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాలను దృష్టిలో ఉంచుకొని ప్రజల బాధలకు అద్దం పట్టే విధంగా మన పోరాటం, ఇతర పాటలు కొనసాగుతున్నాయన్నారు. ఈ పాటలకు ప్రజల నుంచి కూడా మంచి స్పందన లభిస్తుందన్నారు. ఇదిలా ఉండగా వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పై ఉన్న వ్యతిరేకతకు నారా చంద్రబాబు నాయుడు విశాఖ పర్యటనలో ప్రజల నుంచి వచ్చిన స్పందన ద్వారా అర్థమైందన్నారు. రాబోయే ఎన్నికలలో కూటమి అభ్యర్థులు ఘన విజయం సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. మరోవైపు వైయస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలనతో ఐదేళ్లపాటు ప్రజలు విసిగి వేసారి పోయారన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి కనీసం ప్రతిపక్ష హోదా కూడా దక్కదన్నారు.

## వైసిపి చేరిన 26వార్డులో జనసేన యూత్



అక్కయ్యపాలెం మే 10 మేజర్ న్యూస్ విశాఖ ఉత్తర నియోజకవర్గం 26వ వార్డు సీనియర్ నాయకులు పాండవ శ్రీనివాస రావు, పాండవ ఈశ్వర రావు ఆధ్వర్యంలో 26వార్డులో జనసేన యూత్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. విశాఖ ఉత్తర నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో వీరికి విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కె కె రాజు కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయానికి పనిచేయాలని సోదరుడులా మీకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటారని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నరల సతీష్ మరియు యూత్ సభ్యులు పార్టీ లో చేరారు.

## కేకే రాజు కి మద్దతు తెలిపిన పలు సంఘాలు



అక్కయ్యపాలెం మే 10 మేజర్ న్యూస్ విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యేగా పోటీ చేయుచున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కేకే రాజు కి పలు సంఘాలు మద్దతు తెలియజేశాయి. ఈ సందర్భంగా విశాఖ మారుతి నాయి బ్రాహ్మణ నాదస్వర డోలు కళాకారుల సంఘం సభ్యులు మరియువిశాఖ జిల్లా సీరత్ కమిటీ సభ్యులు కేకే రాజు ని కలిసి మద్దతు తెలిపారు.

## విశాఖలో జస్ట్‌డయల్ కార్యకలాపాలు విస్తరణ

విశాఖపట్నం:-విశాఖపట్నం కేంద్రంగా జస్ట్ డయల్ కార్యకలాపాలను మరింత విస్తరించినట్టు ఆ సంస్థ ప్రతినిధి వెల్లడించారు. నగరంలోని ఎంఎస్ఎంఈలకు మరింత సహాయం చేయడానికి, సంభావ్య కస్టమర్‌లతో కనెక్ట్ అవ్వడానికి మరియు మార్కెట్‌లో తమ ఉనికిని పెంచుకోవడానికి వ్యాపారాల కోసం జస్ట్‌డయల్ సమగ్ర డిజిటల్ సేవలను అందిస్తుంది. దాని విస్తారమైన డేటాబేస్‌తో, జస్ట్‌డయల్ విశాఖపట్నంలోని ఎంఎస్ఎంఈలకు వారి పరిధిని విస్తరించడానికి మరియు వారి కార్యకలాపాలను విస్తరించటానికి ఒక విలువైన వనరుగా నిలుస్తుంది. నిర్మాణ సంస్థ అయిన జీఆర్ అసోసియేట్స్‌కు చెందిన సాయి గోపాల్, జస్ట్‌డయల్ యొక్క సహకారాన్ని గుర్తించటం తో పాటుగా మాట్లాడుతూ , "మేము గత మూడు సంవత్సరాలుగా జస్ట్‌డయల్ ప్లాట్‌ఫారమ్ పై ఉన్నాము. మేము ప్రయత్నించిన ఇతర ప్లాట్‌ఫారమ్‌ల పనితీరును అధిగమిస్తూ స్థిరంగా మంచి మరియు నిజమైన లీడ్‌లను అందిస్తుంది. జస్ట్‌డయల్ నుండి వచ్చిన లీడ్స్‌ను శ్రద్ధగా అనుసరించడం ద్వారా, మేము మా వ్యాపారాన్ని సమర్థవంతంగా కొనసాగించగలిగాము మరియు వృద్ధి చేయగలిగాము..." అని అన్నారు.

## ఘనంగా ఎంజి శతాబ్ది ఉత్సవాలు

విశాఖపట్నం,మేజర్ న్యూస్, మే10: ఎం.జి(మోరిస్ గ్యారేజ్ లు), 100 సంవత్సరాల వారసత్వం గల బ్రిటిష్ ఆటోమొబైల్ బ్రాండ్ అని 100-సంవత్సరాల లిమిటెడ్ ను విడుదల చేసిందని మీడియా ప్రతినిధి తెలిపారు. 110 సంవత్సరాల బ్రిటీష్ రేసింగ్ చరిత్రకు మారు పేరుగా నిలిచిన దిగ్గజపు ఎవ్వర్ గ్రీన్' రంగును పరిచయం చేసిందని వంద సంవత్సరాలకు పైగా రేసింగ్ చరిత్రను సంబరం చేస్తూ, ఈ లిమిటెడ్ ఎడిషన్ మోడల్స్ ఎం.జి ని నిర్వచించే పెర్ఫార్మెన్స్ పనితనం యొక్క సారాంశాన్న స్వీకరించిందన్నారు.ఈ ఎడిషన్స్ 'ఎవ్వర్ గ్రీన్' ఎక్స్ టీరియర్ లో, బ్లాక్ ఫినిష్ రూఫ్ తో డార్క్ ఫినిష్ ఎలిమెంట్స్ తో టెయిల్ గేట్ పై '100-సంవత్సరాల ఎడిషన్' బ్యాడ్జీతో పాటు లభిస్తాయన్నారు.ఈసందర్భంగా సతీందర్ సింగ్ బజ్వా, చీఫ్ కమర్షియల్ ఆఫీసర్, ఎంజి మోటార్ ఇండియా మాటలాడుతూ 100 సంవత్సరాల లిమిటెడ్ ఎడిషన్ విడుదల దీర్ఘకాల వారసత్వానికి ఆటోమోటివ్ శ్రేష్టత కోసం అభిరుచికి రుజువుగా నిలిచిందని . 'ఎవ్వర్ గ్రీన్' రంగు మా హృదయాల్లో ప్రత్యేకమైన స్థానాన్ని కలిగి ఉందన్నారు.

## పాడేరు నియోజకవర్గంలో ఓటర్లు ఎవ్వరికీ పట్టం కట్టేనో.

### వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ హాట్రిక్ కొట్టేనా?.

పాడేరు, మే 10: మేజర్ న్యూస్: పాడేరు నియోజక వర్గ ఓటర్లు తీర్పు 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఓటర్లు నడిని ప్రధాన పార్టీలకు అంతుచిక్కడం లేదు. ఓటర్లు తీర్పు ఎవ్వరికీ పట్టం కట్టెనో.పాడేరు నియోజక వర్గంలో ఐదు మండలాలు కలవు, పాడేరు, గంగరాజు మాడుగుల, చింతపల్లి, గూడెం కొత్తవిధి, కొయ్యూరు మండలాలు పరిధిలో సుమారుగా 2 లక్షల,27 వేల, 42 మంది ఓటర్లు కలరు. వీరిలో మహిళలు ఓట్లే అధికంగా వున్నాయి.1967లో పాడేరు నియోజక వర్గం ఏర్పడ్డాయి. నియోజవర్గం ఏర్పడ్డాక జరిగిన ఎన్నికల విజేతలు వీరే.1967, 1972 లో తమ్మర్బా చిట్టినాయుడు కాంగ్రెస్ పార్టీ నుంచి ఎమ్మెల్యే గా విజయం సాధించారు.1968లో జనతా పార్టీ నుంచి గిడ్డి అప్పల నాయుడు ఎన్నికైనారు.1983లో తమ్మర్బ చిట్టి నాయుడు కాంగ్రెస్ పార్టీ నుంచి గెలుపొందారు.1985లో తెలుగుదేశం పార్టీ నుంచి కొట్టగుల్లి చిట్టి నాయుడు విజయం సాధించారు. 1989లో కాంగ్రెస్ పార్టీ నుంచి మత్స్యరాస బాలరాజు గెలుపొందారు.1994లో కొట్టగుల్లి చిట్టి నాయుడు తెలుగు దేశం పార్టీ నుంచి విజయం సాధించారు.1999లో మత్స్యరాస మణి కుమారి తెలుగు దేశం పార్టీ నుంచి విజయం సాధించారు.2004లో బహుజన పార్టీ నుంచి లకే రాజరావు గెలుపొందారు.2009లో కాంగ్రెస్ పార్టీ నుంచి పసుపులేటి బాలరాజు విజయం సాధించారు.2014లో గిడ్డి ఈశ్వరి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుంచి విజయం సాధించారు.2019 లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి కొత్తపల్లి భాగ్యలక్ష్మి గెలుపు పొందారు. పాడేరు నియోజకవర్గ ఏర్పడ్డాక జరిగిన ఎన్నికల్లో 12 సార్లు జరిగాయి. 1967, 1972, 1983, 1989, 2009లో జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఐదు దఫాలుగా విజయం సాధించింది. 1968లో జనతా పార్టీ విజయం సాధించారు. 1985, 1994, 199లో తెలుగు దేశం పార్టీ మూడు దఫాలుగా గెలుపొందింది. 2004 ఎన్నికలలో బహుజన సమాజ్ పార్టీ ఒక మారు, 2014, 2019 ఎన్నికలలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రెండు పర్యాయాలు విజయం సాధించాయి. 1983లో రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం ప్రభంజనం జరిగిన ఎన్నికల్లో రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ, విజయం సాధిస్తే, పాడేరు లో మాత్రం తెలుగుదేశం ప్రపంచాన్ని కాకుండా కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారు.

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ హాట్రిక్ కొట్టెనా?.

పాడేరు అసెంబ్లీ నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి కంచుకోట. స్వర్గీయ నేత డా. వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో చేపట్టిన సంక్షేమ పథకాలు, ఆరోగ్యశ్రీ, ఇందిరమ్మ ఇళ్లు, అటవీ భూములకు పట్టాలు చేపట్టిన కార్యక్రమాలు ఇక్కడ నియోజక వర్గా ప్రజల హృదయల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు. అయన తనయుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపించి తండ్రి ఆశయ సాధనకు, కృషి చేస్తామన్నారు. దీంతో నియోజక వర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం తర్వాత జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి నియోజకవర్గం ఓటర్లు పట్టం కట్టారు. 2014 జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ప్రభుత్వ ఉపాధ్యాయ వృత్తికి స్వచ్ఛందంగా రాజీనామా చేసి పార్టీలో చేరిన మాజీ ఎమ్మెల్యే తనయురాలు గిడ్డి ఈశ్వరికీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ టికెట్ పై పోటి చేసిన ఈశ్వరి 52 వేల 384 ఓట్లు వచ్చాయి, తన సమీపప్రత్యర్థి సిపిఐ పార్టీ గొట్టేటి దేముడుపై 26,141 ఓట్లు విజయం సాధించారు. తరువాత జరిగిన రాజకీయా పరిణామాలు మధ్యలో పార్టీలో పిరాయించి తెలుగుదేశం పార్టీలో చేరిపోయారు. 2019 జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి కోట్టగుల్లి భాగ్యలక్ష్మీ పోటి చేసి, తన సమీప ప్రత్యర్థి టిడిపి పార్టీ గిడ్డి ఈశ్వరి పై అఖండ విజయ దుందుభి మోగించారు. భాగ్యలక్ష్మీకు 71, 153 ఓట్లు వచ్చాయి, సమీప ప్రత్యర్థి ఈశ్వరిపై ఏకంగా 42,804 ఓట్లు మెజార్టీతో గొప్ప విజయం అందించారు.

ప్రస్తుతం 2024లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మరో మారు పట్టం కట్టేనా నియోజక ఓటర్లు తీర్పు ఎవ్వరికీ అనుకులంగా వుంటాయో, ప్రధాన పార్టీలకు అంతు చిక్కడం లేదు. నియోజక వర్గంలో వైసిపి పార్టీ నుంచి ఎన్నికల బరిలో మత్స్యరాస విశ్వేశ్వర రాజు బరిలో వున్నారు. తెలుగు దేశం పార్టీ నుంచి , కూటమి పార్టీల అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి పోటీలో ఉన్నారు. వైసిపి పార్టీలో వున్న మాజీ ట్రైకర్ చైర్మన్ సతక బుల్లిబాబు పార్టీ నుంచి బయటకు వచ్చి కాంగ్రెస్ పార్టీలో చేరిన తరువాత కాంగ్రెస్ పార్టీ టిక్కెట్ దక్కించుకుని ఎన్నికల బరిలో ఉన్నారు. ప్రధానంగా మూడు పార్టీలు, ముగ్గురు నేతలు మధ్యలో ఎన్నికలలో ఉత్కంత పోరు ఉంటుందని రాజకీయ నాయకుల విశ్లేషణ. ఎన్నికల్లో నియోజక వర్గ ఓటర్లు ఏ పార్టీకి పట్టం కట్టానో వేచి చూడాల్సిందే

## సీసీటీవీ స్టోరేజ్ కోసం వెస్టన్ డిజిటల్ తప్పనిసరిగా ఫీచర్లను కలిగి ఉండాలి

విశాఖపట్నం, మే 8, 2024: సీసీటీవీ అప్లికేషన్‌ల అభివృద్ధి చెందుతున్న ప్రకృతి దృశ్యం, సంప్రదాయ భద్రతా వినియోగ కేసులకు మించి విస్తరించింది. రిటైల్ నిర్వహణ రవాణా వంటి విభిన్న రంగాలలో స్మార్ట్ వీడియో ప్రాముఖ్యతను నొక్కి చెబుతుంది. కెమెరాల శ్రేణితో, వినియోగదారు-స్నేహపూర్వక ఎంపికల నుండి అధునాతన కృత్రిమ మేధస్సు (ఏఐ) ఇంటిగ్రేటెడ్ పరికరాల వరకు, భారతదేశంలో సీసీటీవీ మార్కెట్ 2028 నాటికి యూఎస్డీ 3.30 బిలియన్ నుంచి 8.43 బిలియన్లకు వృద్ధి చెందుతుందని అంచనా వేయబడింది.స్మార్ట్ వీడియో సెటప్ కోసం కీలకమైన భాగాలలో, ప్రత్యేక నిల్వ కీలక పాత్ర పోషిస్తుంది. సమర్థవంతమైన సీసీటీవీ ఆపరేషన్‌లకు 24/7 వీడియో క్యాప్చర్‌ను అందించడానికి అధిక సామర్థ్యం గల నిల్వ పరిష్కారాలు అవసరం. ఆన్-కెమెరా మైక్రో ఎస్డీటీఎం కార్‌భారత్‌ను అభివృద్ధి దిశగా మరింత ముందుకు తీసుకెళ్లడం: కిరాణా స్టోర్‌లు బీ2బీ ఈ-కామర్స్ ఆఫర్‌లను స్వీకరించడానికి గల ఆరు కారణాలుఆధునిక డిజిటల్ యుగంలో భారతీయ రిటైల్‌కు మూలస్తంభమైన కిరాణా స్టోర్‌లు స్థిరమైన అడ్డంకిని ఎదుర్కొంటున్నాయి. వేగంగా అభివృద్ధి చెందుతున్న మార్కెట్ అనుగుణంగా. వ్యక్తిగతీకరించిన కస్టమర్ సేవలు, సౌకర్యాలు అందించడంలో కిరాణా యజమానులు రాణిస్తున్నప్పటికీ, సంప్రదాయ వ్యాపార పద్ధతులు కొన్నిసార్లు పురోగతికి ఆటంకం కలిగిస్తాయి. అదృష్టవశాత్తూ బీ2బీ ఈ-కామర్స్ ప్లాట్‌ఫారమ్‌లు కిరాణా స్టోర్‌లలో కార్యకలాపాలను క్రమబద్ధీకరించడానికి, సామర్థ్యాన్ని పెంచడానికి పోటీతత్వ ప్రయోజనాన్ని పెంపొందించడానికి శక్తివంతమైన పరిష్కారాలను అందిస్తున్నాయి. కిరాణా స్టోర్‌లకు బీ2బీ ఈ-కామర్స్ అందించే ఆరు ప్రాథమిక ప్రయోజనాలు కలవు.

1. మెరుగైన సామర్థ్యం, తగ్గిన కార్యాచరణ ఖర్చులు: హోల్‌సేల్ వ్యాపారులతో బేరమాడడం, రద్దీగా ఉండే మార్కెట్‌లలో తమ కార్యకలాపాలు నిర్వహించడంమరియు దుకాణానికి సరుకులను రవాణా చేయడం వంటి వాటితో గడిపిన సమయాన్ని ఊహించుకోండి. %దీ2దీ% ప్లాట్‌ఫారమ్‌లు ఇలాంటి ఇబ్బందులను తొలగిస్తాయి. షెడ్యూల్ చేయబడిన డెలివరీల కోసం ఎంపికలతో పాటు విలువైన సమయాన్ని ఆదా చేయడంతోపాటు కొన్ని క్లిక్‌లతో ఆర్డర్‌లను ఉంచవచ్చు. ఇది కిరాణా యజమానులు కస్టమర్ సేవపై దృష్టి పెట్టడానికి మరియు స్థానిక నివాసితులతో సంబంధాలను ఏర్పరచుకోవడానికి మరియు మర్చండైజింగ్ మరియు స్టాఫ్ మేనేజ్‌మెంట్ వంటి ఇన్-స్టోర్ కార్యకలాపాలపై ఎక్కువ సమయాన్ని వెచ్చించడానికి అనుమతిస్తుంది.

2. విస్తృత ఎంపిక మరియు సరసమైన ధరలు: సాంప్రదాయకంగా, కిరాణా స్టోర్‌లు పరిమితమైన స్థానిక పంపిణీదారులపై ఆధారపడతాయి, అయితే %దీ2దీ% ప్లాట్‌ఫారమ్‌లు డిజిటల్ మార్కెట్‌ప్లేస్‌గా పనిచేస్తాయి, దేశవ్యాప్తంగా సరఫరాదారుల యొక్క విస్తృత నెట్‌వర్క్‌తో వాటిని కనెక్ట్ చేస్తాయి. ఇది కొత్త బ్రాండ్‌లు మరియు కొత్త కస్టమర్‌లను ఆకర్షించగల ప్రత్యేక వస్తువులతో సహా విస్తారమైన ఉత్పత్తులకు తలుపులు తెరుస్తుంది. వివిధ పంపిణీదారుల నుండి ధరలను సరిపోల్చగల సామర్థ్యం %దీ2దీ% ప్లాట్‌ఫారమ్ ద్వారా బల్క్ బైయింగ్ పవర్ ద్వారా మరింత ఖర్చును ఆదా చేయడంలో సహాయపడుతుంది.

3. మెరుగైన ఇన్వెంటరీ మేనేజ్‌మెంట్ ద్వారా అత్యుత్తమ మూలధన వినియోగం: అధిక డిమాండ్ ఉన్న వస్తువులు అయిపోవడం లేదా మూలధనాన్ని కట్టడి చేసే అధిక స్టాక్‌తో భారం పడడం వంటి సవాలు లాభాలను గణనీయంగా ప్రభావితం చేస్తుంది. %దీ2దీ% ప్లాట్‌ఫారమ్‌లు రియల్ టైమ్ ఇన్వెంటరీ ట్రాకింగ్ టూల్స్ మరియు అమ్మకాల డేటా ఆధారంగా ఆటోమేటెడ్ ఇన్వెంటరీ రీఆర్డరింగ్ వంటి విలువైన వనరులను అందిస్తాయి. ఈ వ్యూహాత్మక విధానం స్టాక్‌అవుట్‌ల ప్రమాదాన్ని తగ్గిస్తుంది మరియు అమ్మకాల అవకాశాలను మరింత మెరుగుపరుస్తుంది, మూలధనం యొక్క సరైన వినియోగాన్ని మరియు లాభదాయకతను పెంచుతుంది.

4. డేటా-ఆధారిత నిర్ణయాధికారం: కొన్ని %దీ2దీ% ప్లాట్‌ఫారమ్‌లు కేవలం ఆర్డర్ ప్రాసెసింగ్‌కు మించి ఉంటాయి మరియు కిరాణా యజమానులకు సమర్థవంతమైన విశ్లేషణ సాధనాలను అందిస్తాయి, ఇవి విలువైన అంతర్దృష్టులను అందించగలవు:

అత్యధికంగా అమ్ముడైన ఉత్పత్తులు మరియు స్థానిక కొనుగోలు ధోరణులపై డేటా, కస్టమర్ ప్రాధాన్యతలకు అనుగుణంగా వారి జాబితాను రూపొందించడానికి వీలు కల్పిస్తుంది.. కొనుగోలు నమూనాలు మరియు పీక్ డిమాండ్ పీరియడ్‌లపై సమాచారం, స్టాక్ స్థాయిలను ఆప్టిమైజ్ చేయడానికి మరియు నిదానమైన సీజన్‌లలో ఓవర్‌స్టాకింగ్‌ను నివారించడానికి వీలు కల్పిస్తుంది.. కస్టమర్ డెమోగ్రాఫిక్స్‌లో అంతర్దృష్టులు, టార్గెట్ ప్రమోషన్‌లు మరియు మార్కెటింగ్ వ్యూహాలను అభివృద్ధి చేయడంలో వారికి సహాయపడతాయి.

5. పెద్ద రిటైలర్‌లను చేర్చడం ద్వారా రిటైల్ రంగాన్ని సమం చేయడం: భారతీయ రిటైల్ రంగం క్రమబద్ధీకరించబడిన కొనుగోలు ప్రక్రియల కోసం సాంకేతికతను ఉపయోగించుకునే పెద్ద, ఆధునిక రిటైలర్‌ల ఆవిర్భావానికి సాక్ష్యమిస్తోంది. %దీ2దీ% ఇ-కామర్స్‌ను స్వీకరించడం ద్వారా, కిరాణా స్టోర్‌లు పోల్చదగిన స్థాయి సామర్థ్యం మరియు వ్యయ ప్రయోజనాలను పొందగలవు, వాటి ఉత్పత్తి ఎంపికను అందించడానికి వీలు కల్పిస్తాయి మరియు పెద్ద సంస్థలతో సమర్థవంతంగా పోటీ పడేలా శక్తివంతం చేస్తాయి. ఈ వ్యూహాత్మక చర్య కిరాణా స్టోర్‌లను పోటీకి సిద్ధంగా ఉంచడమే కాకుండా ఎప్పటికప్పుడు అభివృద్ధి చెందుతున్న రిటైల్ రంగంలో వారిఔచిత్యాన్ని నిర్ధారిస్తుంది.

6. సౌలభ్యంతో పాటు సమయం ఆదా: బిజీగా ఉండే కిరానా స్టోర్ ఓనర్‌లకు, సమయం చాలా ముఖ్యం మరియు రిపీటెటివ్ ప్రొక్యూర్‌మెంట్ టాస్క్‌లలో సమయాన్ని ఆదా చేయడంలో వారికి సహాయపడటానికి, %దీ2దీ% ఇ-కామర్స్ ప్లాట్‌ఫారమ్‌లు డిజిటల్ కామర్స్ ప్రయోజనాలను విస్తరించడం ద్వారా గేమ్-ఛేంజర్‌గా ఉంటాయి. ఈ ప్లాట్‌ఫారమ్‌లు కిరానా స్టోర్‌లను వారి ఇళ్ల సౌలభ్యం నుండి 24/7 ఆర్డర్‌లను ఇవ్వడానికి వీలు కల్పిస్తాయి, ఇంటర్నెట్ కనెక్షన్ మాత్రమే అవసరం. ఇది నియంత్రిత వ్యాపార సమయాల్లో పంపిణీదారులకు వెళ్లవలసిన అవసరాన్ని సమర్థవంతంగా తొలగిస్తుంది, తద్వారా వారి విలువైన సమయం మరియు వనరులను ఆదా చేస్తుంది

## 4పాయింట్2 టెక్నాలజీస్ అభివృద్ధి చేసిన'ఆగ్మెంటెడ్ రియాలిటీ'తో టీడీపీ ప్రచారం

విశాఖపట్నం, మే 10, 2024: మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు 'ఆగ్మెంటెడ్ రియాలిటీ'తో ప్రచారం చేస్తున్నారు. ఈ టెక్నాలజీని 4పాయింట్2 టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ అభివృద్ధి చేసింది. ఏఆర్ టెక్నాలజీ ద్వారా చంద్రబాబునాయుడు సూపర్ సిక్స్ ప్రయోజనాలపై మాట్లాడటం కనిపిస్తుంది. ఆంధ్రప్రదేశ్‌పై టీడీపీకి ఉన్న విజన్ గురించి అవగాహన కల్పిస్తున్నారు. ఈ ఫీచర్లతో పాటు ఓటర్లు చంద్రబాబునాయుడుతో ఫొటోలు దిగవచ్చు, ఆ ఫొటోలను ప్రచార హ్యాష్‌ట్యాగ్‌లు, సందేశాలతో వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, ట్విట్టర్ వంటి సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లలో పంచుకోవచ్చు. ఈ సందర్భంగా 4పాయింట్2 టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ ఫౌండర్, చైర్మన్, ఎండీ కే శివకుమార్ మాట్లాడుతూ అత్యాధునిక సాంకేతికతను అభివృద్ధి చేయడంలో ముందంజలో ఉన్నామన్నారు. ఈ వినూత్న సాంకేతికతతో టీడీపీ గతంలో ఎన్నడూ లేని విధంగా ఓటర్లను ఆకర్షించగలిగిందని పేర్కొన్నారు. మా కంపెనీ రాజకీయ ప్రచారాలతో నిమగ్నమయ్యే విధానంలో విప్లవాత్మకమైన వినూత్నమైన ఆగ్మెంటెడ్ రియాలిటీ టెక్నాలజీ అభివృద్ధి చేశామన్నారు. ఆంధ్రప్రదేశ్ ఎన్నికల కోసం చంద్రబాబునాయుడు టీడీపీ ప్రచారంలో ఈ టెక్నాలజీని ఉపయోగిస్తున్నారని తెలిపారు. ఇది అభ్యర్థుల సందేశాలను కమ్యూనికేట్ చేయడానికి, ఇంటరాక్టివ్ మార్గాన్ని అందిస్తోందని పేర్కొన్నారు. ఈ టెక్నాలజీ లక్షణాలలో ఒకటి.. హోలోగ్రాఫిక్ ప్రసంగం అన్నారు. ఈ టెక్నాలజీ ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని నియోజకవర్గాల అభ్యర్థులు, మద్దతుదారులు, అనుచరులు ఉపయోగించవచ్చని తెలిపారు.

## రైల్వే న్యూ కాలనీ మసీదును సందర్శించిన కె కె రాజు

అక్కయ్యపాలెం, మే 10 మేజర్ న్యూస్ :రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గెలుపుకు సహకరించాలని వైసిపి ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కె కె రాజు రైల్వే న్యూ కాలనీ మషీద్ దగ్గర ముస్లిం పెద్దలను కోరారు.ఈ కార్యక్రమం లో వీఎంఆర్డీఏ చైర్మన్ సనపల చంద్రమౌళి, విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు, జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ బానాల శ్రీనివాస్, 42 వార్డ్ కార్పొరేటర్ ఆళ్ల లీలావతి శ్రీనివాస్, కె.వి బాబా, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## భీమిలిలో ఎగిరేది వైసీపీ జెండానే, గెలుపు పై దీమ వ్యక్తపరిచిన అవంతి

ఆనందపురం,మే 10 మేజర్ న్యూస్:భీమిలి నియోజకవర్గం లో మరల మనమే గెలుస్తామని రాష్ట్రంలో ఎక్కువ సీట్లు వైసీపీకి ఖాయమని భీమిలి శాసనసభ అభ్యర్థి అవంతి దీమ వ్యక్తం ఆనందపురం మండల వైసీపీ కార్యాలయ సమావేశంలో మాట్లాడుతూ ఆయన కొంతమంది నాయకులు అధికారం వచ్చిన తర్వాత వారి స్వార్ధ రాజకీయాల కోసం వాడుకొని మరల పార్టీని విడిచి వెళ్లిపోతారని నైతిక విలువ మర్చిపోయే నాయకులను మనం గుర్తుపెట్టుకోవాల్సిన అవసరం లేదని వాళ్లకి దమ్ము ధైర్యం ఉంటే రాజీనామా చేసి పార్టీ నుంచి వెళ్లిపోవాలని లేకపోతే చరిత్ర హీనులుగా మిగిలిపోతారని అలాంటి వాళ్లకి మరల పార్టీలో స్థానం లేదని తెలిపారు భీమిలి నియోజకవర్గం పార్టీలు ఎవరు మారారు ఎవరు రాజకీయంగా ప్రభుత్వం ద్వారా నా ద్వారా ప్రయోజనం పొందిన వారి వాళ్ళ ఆడుతున్న మైండ్ గేమ్ లో ఎవరూ పడద్దని తెలిపారు గడపగడప ద్వారా ఏడు ఎనిమిది గంటలు ప్రజల్లో తిరిగి వారి సమస్యలు తీర్చామని ఎస్ బి సి ఎస్ సి ఎస్ టి లకు చాలా వరకు లబ్ది పొందే విధంగా వారికి పథకాలు అందించామని రాష్ట్రం బాగుపడాలంటే మరల జగనే రావాలని తెలిపారు. 2014 19 లో ప్రజలు చంద్రబాబుకు అవకాశం ఇచ్చిన పాలన సరిగా చేయలేకపోయారని జగన్ మోహన్ రెడ్డి పరిపాలన వికేంద్రీకరణతో 13 జిల్లాలను 26 జిల్లాలుగా చేసి సమాన అభివృద్ధి సాధించాలని సంక్షేమ పథకాలను కుల మత వర్గ బేధం లేకుండా అందరికీ ఎందుకు ఇచ్చామని ఇచ్చిన హామీలన్నీ తొంబై శాతం అర్హులకు అందించి వైసిపి ప్రభుత్వం ఒక మార్క్ దాటిందని, రానున్నది జగనన్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం భీమా వ్యక్తం చేశారు అలాగే ఇతర పార్టీ వాళ్లు ఓదంతులు ఎవరు నమ్మొద్దని భీమిలి లో 25000 ఓట్ల మెజార్టీతో గెలిచి జగన్మోహన్ రెడ్డికి బహుమతిగా ఇద్దామని ఈ 48 గంటలు అందరూ కష్టపడి పనిచేసి అలాగే మహిళలు అందరూ ఓట్లు వేసే విధంగా ఓటర్ల శాతం పెరగాలని, 90 శాతం మహిళలు పేరుని అన్ని పథకాలు అందించామని మహిళలే పార్టీకి ఆధారం అని మూడు లక్షల 50 వేల మంది ఓటర్లలో సుమారు లక్ష 15000 మంది ప్రజలకు సంక్షేమం అభివృద్ధి అందించమని, ప్రజలే మరల మనకి మెజార్టీ అందిస్తారని. కూటమి అభ్యర్థి గంట శ్రీనివాసరావు మనం అందించిన పథకాలను వారు పార్టీ మేనిఫెస్టో చెబుతున్నారని వారు అబద్ధపు మాటలు ఎవరు నమ్మే పరిస్థితులు లేరని ఈ 48 గంటలు కార్యకర్తలు నాయకులు కష్టపడి పని చేయాలని 65 సంవత్సరాల దాటినవృద్ధులకు వారి కుటుంబ సభ్యులతో ఓటేసే అవకాశం ఉందని అందుకు ఏజెంట్లకు తెలిసేలా చెప్పాలని భీమిలిలో మరల మనం వైసీపీ జెండా ఎగరవేస్తున్నామని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రెసిడెంట్ బంక సత్యం, వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకటరావు, జడ్పిటిసి కొ రాద వెంకటరావు, ,,మార్కెట్,వైస్ చైర్మన్,బోని అప్పలనాయుడు మాజీ మార్కెట్ చైర్మన్ పిన్నింటి రమణ ఎంపీపీలు పాంద్రంకి శ్రీను రామకృష్ణ,సర్పంచులు ఎంపీటీసీలు, ,లెంక రాంబాబు నాయకులు పాల్గొన్నారు.

## కమాండ్ కంట్రోల్ రూమ్‌ను సందర్శించిన జిల్లా కలెక్టర్



విశాఖపట్టణం, మే 10 : సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా కలెక్టరేట్ మొదటి అంతస్తులో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూమ్ ను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా.ఎ. మల్లికార్జున శుక్రవారం సాయంత్రం సందర్శించారు. జిల్లాలోని క్లిష్టతరమైన పోలింగ్ కేంద్రాల్లో అమర్చుతున్న వెబ్ కాస్టింగ్ ప్రక్రియను డ్యాష్ బోర్డు ద్వారా పరిశీలించారు. ఇప్పటి వరకు ఎన్ని కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ పెట్టారు.. ఇంకా ఎన్నిచోట్ల పెట్టాల్సి ఉందని అక్కడ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల నిర్వహణకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా నిర్ణీత సమయంలో వాటన్నింటినీ అమర్చాలని, కంట్రోల్ రూమ్ కు అనుసంధానం చేయాలని సూచించారు. డ్యాష్ బోర్డు సహాయంతో కొన్ని కేంద్రాల వద్ద అమర్చిన కెమెరాలను ఆయన స్వయంగా పరిశీలించారు.. అక్కడ పరిస్థితిని గమనించారు.

### అక్కయ్యపాలెం పోర్ట్ స్టేడియంలో

## ప్రచారం నిర్వహించిన కేకే రాజు



అక్కయ్యపాలెం మే 10మేజర్ న్యూస్ విశాఖ ఉత్తర నియోజకవర్గం అక్కయ్యపాలెం పోర్టు స్టేడియం విశాఖ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కేకే రాజు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సాయంత్రం వాకింగ్ కి వస్తున్న వాకార్స్ తో మాట్లాడారు. గత ఐదు సంవత్సరాలలో విశాఖ ఉత్తర నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి గురించి వివరిస్తూ ఈ వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో సిక్కు వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ ఆనంద్ సింగ్, దేవుడు మాస్టారు తదితరులు పాల్గొన్నారు.

# హైకోర్టు తీర్పు హర్షణీయం..

## వైసీపీ జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్



శ్రీకాకుళం, మే 10, మేజర్‌న్యూస్: సంక్షేమ పథకాల సొమ్ము పంపిణీకి ఆ రాష్ట్ర హైకోర్టు అనుమతి ఇవ్వడం హర్షణీయమని వైసీపీ జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ ఒక ప్రకటనలో తెలిపారు. హైకోర్టు తీర్పుతో కూటమి పార్టీలకు ప్రధానంగా చంద్రబాబు అండ్ కోకు షాకిచ్చినట్లయిందని పేర్కొన్నారు. తనకు అందిన సమాచారం మేరకు తెలుగుదేశం పార్టీ ఫిర్యాదుతో చేయూత, ఆసరా, విద్యా దీవెన, ఈబీసీ నేస్తం, రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ లాంటి నిధులు పంపిణీ జరగకుండా ఈసీ తీసుకున్న నిర్ణయంపై లబ్ధిదారులు హైకోర్టును ఆశ్రయించారు. ఈ పథకాలు కొత్తవి కాదని.. ఎప్పటి నుంచో అమలవుతున్నాయని పిటిషనర్ల తరపు లాయర్లు వాదించారు. ఇప్పటికే కొనసాగుతున్న పథకాల నిధులను ఆపాల్సిన అవసరం లేదన్నారు. లబ్ధిదారులకు నేరుగా అకౌంట్‌లలో డబ్బుల్ని జమ చేస్తారని.. అధికార పార్టీ నేతలు ప్రచారం చేసుకోకుండా ఈసీ షరతులు విధించొచ్చన్నారు. ప్రభుత్వం తరపున అడ్వకేట్ జనరల్ శ్రీరామ్ వాదించారు. ఈ వాదనలన్ని విన్న కోర్టు గురువారం రాత్రి పొద్దుపోయాక కీలక ఆదేశాలిచ్చింది. ఈసీ ఇచ్చిన ఆదేశాలపై తాత్కాలికంగా స్టే విధించింది. రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ, విద్యాదీవెన, మహిళలకు ఆసరా, చేయూత, ఈబీసీ నేస్తం కింద రూ.14,165 కోట్లు లబ్ధిదారులకు పంపిణీ చేసేందుకు హైకోర్టు అనుమతించింది. ఐతే 10వ తేదీన ఒక్కరోజు మాత్రమే పంపిణీకి వీలు కల్పించింది. రేపటి నుంచి ఈ నెల 13వ తేదీ వరకు ఎలాంటి పథకాల నిధులను పంపిణీ చేయరాదని సూచించింది. నిధుల పంపిణీపై హైకోర్టు తీర్పు అభినందనీయమని ధర్మాన కృష్ణదాస్ పేర్కొన్నారు.

# ఫార్మా రంగాలలో ఉద్యోగ కల్పన కోసం శిక్షణ



రణస్థలం, మే 10, మేజర్‌న్యూస్: శ్రీకాకుళం జిల్లా, రణస్థలం మండలం, వరిసాం పంచాయతీ అరోబిందో ఫార్మా ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో స్కిల్ డెవలప్మెంట్ సర్టిఫికేషన్ ప్రోగ్రాం ఎమ్మెస్సీ చదివిన విద్యార్థులకు "ఫార్మాసి టీకాల్ క్వాలిటీ కంట్రోల్ అనలైటికల్ టెక్నిక్స్" పై ఆరు నెలల శిక్షణ ఇస్తున్నా రు. ఈ శిక్షణ కాలం ముగిసిన సం దర్భంగా 10వ బ్యాచ్ 30 మంది విద్యార్థిని విద్యార్థులకు సర్టిఫికెట్స్ ప్రధానోత్వం కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా యు ఎన్ బి రాజు, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ కార్పొరేట్ హెచ్ ఆర్ డిపార్ట్మెంట్ మరియు మదన్ కుమార్ వైస్ ప్రెసిడెంట్ ఆపరేషన్స్ చేతులు మీదుగా సర్టిఫికెట్స్ ప్రధానోత్వం చేయబడినది, ఈ ఆరు నెలల శిక్షణలో అనుభవజ్ఞులు అయినా అధ్యాపకులచే, అధునాతన యంత్రలతో ఫార్మా, మికల్స్ కు అవసరమైన శిక్షణ ఇవ్వడమైనది, ఈ ఆరు నలల శిక్షణ కార్యక్రమం వలన వివిధ ఫార్మా రంగంలో ఉద్యోగ అవకాశాలు పొందడానికి అవకాశం కలదు అని కమలాకర్ రెడ్డి సీనియర్ జనరల్ మేనేజర్ హెచ్ ఆర్ అడ్మిన్ డిపార్ట్మెంట్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అపిటోరియా ఫార్మా అరోబిందో ఫార్మా ఫౌండేషన్

# వైసీపీ పార్టీకీ, నేతలకు బంగాళాఖాతంలో కలిపేందుకు ప్రజల సిద్ధం



శ్రీకాకుళం, మే 10, మేజర్‌న్యూస్: వైసీపీ నేతలకు బొంద పెట్టి బంగాళాఖాతంలో కలిపేందుకు ప్రజలు సిద్ధంగా వున్నారని కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గొండు శంకర్ పేర్కొన్నారు. నగర పరిధిలోని 38వ డివిజన్లో ఇంచార్జిలు కొమర కమల. బుర్రా ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజాగళం, బాబు సూపర్ సిక్స్ పథకాల ప్రచార కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. భారీగా తరలివచ్చిన శ్రేణులు వెంటరాగా డివిజన్లో పర్యటించి ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాలను. ఉమ్మడి మేనిఫెస్టోను వివరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, నాయకులకంటే ప్రజలే ఎన్నికల కోసం ఆత్రుతగా వున్నారని, వైసీపీ పాలనతో విసిగిపోయి కూటమికి పట్టం కట్టేందుకు ఎదురు చూస్తున్నరన్నారు. తన ప్రత్యర్థి మంత్రి అయిన ముఖ్యమంత్రి అయిన తగ్గేదేలేదన్నారు. మంత్రి, ముఖ్యమంత్రులు చిత్త శుద్ధితో పనిచేయాలన్నారు. మంత్రి ధర్మాన నగరంలో అభివృద్ధి పనులు చేయలేదు సరికదా మరమ్మతు పనులు కూడా చేపట్టలేకపోయారని విమర్శించారు. రాష్ట్రంలో ప్రభుత్వం భూములు చాలక పేదల భూములు కూడా దోచుకోడానికే భూరక్ష చట్టం తెచ్చారన్నారు. జగన్ కు ప్రచార పిచ్చి ఎక్కువైందని ప్రజల ఆస్తి పట్టాల మీద కూడా ఆయన మొహాన్ని వేసుకున్నారని, పొలాల్లో ఆయన మొహంతో హద్దు రాళు దిష్టి బొమ్మల్లా మారాయన్నారు. వైసీపీ దుకాణం మూతపడిందని, రేపు జరిగే ఎన్నికలతో ఆ పార్టీ బంగాళాఖాతంలో కలుస్తుందని చెప్పారు. కూటమి ఎంపీ అభ్యర్థి రామ్మోహన్ నాయుడును, ఎమ్మెల్యే గా తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు బుర్రా సత్తిబాబు, తంగుడు చంద్రరావు., మైలపల్లి నర్సింహామూర్తి, మైలపల్లి రాజు, కేశవ రాంబాబు, పలు డివిజన్ల ఇంచార్జిలు, టీడీపీ. జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేటి సాయంత్రంతో ప్రచార పర్వానికి తెర

**- ప్రలోభాల వాకిలిలో అన్ని పార్టీలు బిజీబిజీ**

**- ఓటర్లను గాలం వేయడంలో నేతల కసరత్తు**

పార్వతీపురం, మే 10, మేజర్‌న్యూస్: గత 45 రోజులుగా సాగిన పార్టీల ప్రచార కార్యక్రమాల హోరు నేటి సాయంత్రం ఐదు గంటలకు ముగియనుంది. అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తోపాటు విపక్ష కూటమి పార్టీలు, కాంగ్రెస్ బీఎస్పీ సిపిఎం ఇతర స్వతంత్ర పార్టీ అభ్యర్థుల తరఫున పోటా పోటీ ప్రచార కార్యక్రమాలను నాయకులు, కార్యకర్తలు చేపట్టిన విషయం ప్రజలకు విధితమే. దాదాపు అన్నిచోట్ల నువ్వా నేనా అన్న రీతిన ప్రచార కార్యక్రమాలు హోరెత్తించి రాజకీయ గుబులను పుట్టించాయి. ప్రజలు కూడా గతం మాదిరి కాకుండా అన్ని పార్టీల అభ్యర్థనలను సావధానంగా వింటూ ఎవరు వస్తే వారికే మీకే మా మద్దతు అంటూ నమ్మ పలుకుతూ గుంభనంగా వ్యవహరించడంతో వారి మనసులో ఏమి దాగుందో తెలియక ఆయా పార్టీ నాయకులు తలలు పట్టుకోవడం కనిపించింది. అయితే శనివారం సాయంత్రానికి ప్రచార కార్యక్రమానికి తెరపడటంతో ప్రలోభ పర్వానికి అన్ని పార్టీల నాయకులు తెర తీశారు. ఏ ఏ ప్రాంతాలలో ఏ ఏ నాయకుల ద్వితీయ శ్రేణి క్యాడర్ ఆవాసాగుతుంది ఎవరికి ప్రలోభ బాధ్యతలను అప్పగిస్తే సూటిగా ఓటర్ల వద్దకు వెళ్తాయి అన్న సమీకరణలో నాయకులు మునిగి తేలుతున్నారు. ఇప్పటికే ఒక అంచనాకు వచ్చిన నేతలు ముందస్తు వ్యూహరచనలో భాగంగా అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వార్డు కన్వీనర్లను , గృహ సారథులను ఏర్పాటు చేసుకుని ప్రతి 50 ఏళ్లకు ఒక వ్యక్తిని నియమించుకొని వారి ద్వారా పంపిణీకి ప్రణాళిక సిద్ధం చేసుకుంటుండగా విపక్ష పార్టీల నుండి కూడా మేమేమీ తగ్గలేదంటూ చెప్పుకునే రీతిలో వారి కార్యకర్తలను క్షేత్రస్థాయిలో అప్రమత్తం చేస్తూ ముందుకు వెళుతుండడం అదే పనిగా ఆశగా ఓటర్లు దాదాపు అన్ని వర్గాల నుండి ఎదురుచూస్తూ ఎవరు ఏమిస్తారా? ఏం పుచ్చుకుంటారా మనకంటే ఎక్కువగా ఇంకెవరైనా లబ్ది పొందుతున్నారా మనపట్ల ఏ పార్టీలు గౌరవభావంతో ఉన్నాయి ఎవరు యావగించుకుంటున్నారు అన్న సమీకరణలు వేసుకుంటూ ఆత్రుతగా సిగ్గు లేకుండా ఎదురుచూస్తుండడం ఈ ఎన్నికల ప్రత్యేకతగా చెప్పుకోవచ్చు. అలా అని ఇచ్చింది పుచ్చుకోకపోతే ఈ వ్యక్తి మన పార్టీకి వ్యతిరేకం అన్న ముద్ర వేసి ఆ కుటుంబం పట్ల వ్యతిరేక భావాన్ని పెంచుకునే ప్రమాదం ఉంటుందన్న ఆలోచనతో కూడా కొంతమంది ఇస్తున్న ప్రలోభాలను తీసుకునేందుకు కాదనడం లేదన్న నగ్న సత్యాన్ని తెలియజేస్తూ ఉండడం గమనార్హం. మరింత ముఖ్యంగా ఆయా పార్టీల నేతలు ఇక్కడ ఆలోచించాల్సిందేమిటంటే ఎలాగూ కార్యకర్తలకు ఖర్చులు నిమిత్తం ఎంతో కొంత అదనంగా ముట్టు చెబుతూ అప్పజెప్పిన పనిని తూచా తప్పక పనిచేయాలని బాధ్యతలు ఇచ్చినప్పటికీ కొంతమంది చిలక్కొట్టుడుకు అలవాటు పడి నమ్మిన నాయకులకు వెన్నుపోటు పొడిచే ప్రమాదం లేకపోలేదు. ఫలితంగా అభ్యర్థులకు ఆర్థిక నష్టంతో పాటు ఓటర్ల నుండి చిత్కారం ఏర్పడి పోలింగ్ వేల నష్టపోయే ప్రమాదం ఉందన్నది నిజం. ఆ కోణంలోనే ఆలోచించి ఆచితూచి అడుగులు వేస్తూ అన్ని పార్టీల నాయకత్వాలు నమ్మకమైన వ్యక్తులకు ఈ బాధ్యతలను అప్పజెబుతున్నారని అంటున్నారు. ఏదైనా ఎన్నికలవేళ సాసించే చివరి రెండు రోజులు పార్టీ అభ్యర్థుల దశ దిశలను మార్చే అవకాశం పూర్తి స్థాయిలో ఉన్నందున వీటి పరిమితి మించితే నిలువరించే ఎలక్షన్ కమిషన్ కూడా ఆయా పార్టీల కదలికలు చర్యల పట్ల డేగ కన్ను వేస్తుంది.

# గ్రామీణ బ్యాంకు మిత్ర ఇంటి వద్ద పాస్ బుక్ ప్రింటింగ్ సేవలు

**- ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలి**

**- జిల్లా ఇన్చార్జి సంతోష్**

పెదబయలు, మే 10, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ పెదబయలు బ్రాంచ్ సీతగుంట పాయింట్ బ్యాంకు మిత్ర శకుంతల గృహంలో అన్ పాస్ బుక్ ప్రింటింగ్ సేవలు అందుబాటులో ఉంచామని ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఇన్చార్జి సంతోష్ కుమార్ కోరారు. శుక్రవారం అనకాపల్లి ఆర్వో నోడల్ ఆఫీసర్ మోహన్ రెడ్డి పెదబయలు బ్రాంచ్ మేనేజర్ కృష్ణ, ఐరిక్స్ డిస్టిక్ ఇంచార్జ్ సంతోష్ ఛానల్ మేనేజర్ విజయ్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ సేవలు మరింత సులభతరం చేసేందుకు బ్యాంకు మిత్రల వద్ద పాస్ బుక్ ప్రింటింగ్ సౌకర్యాన్ని కల్పించడం జరిగిందని, గంటల తరబడి బ్యాంకు క్యూ లైన్ ల వద్ద పాస్ బుక్ ప్రింటింగ్ ల కోసం నిల్చుని నిరీక్షించాల్సిన పరిస్థితి ఇప్పుడు లేదని పాస్ బుక్ ప్రింటింగ్ ల కోసం నేరుగా బ్యాంకు మిత్రుల వద్ద ఖాతాదారులు,పొదుపు సంఘాలు తమ యొక్క పాస్ బుక్ లను ప్రింట్ చేసుకోవచ్చని అన్నారు. గ్రామీణ వికాస్ బ్యాంక్ అందిస్తున్న వివిధ ప్రోడక్ట్ ల గూర్చి పొదుపు సంఘాలకు వివరించారు. అనంతరం ఉత్తమ సేవలందించిన కొంతమంది బ్యాంకు మిత్రులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మిత్రలు, పొదుపు సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# అన్ని పార్టీల ఏజెంట్లకు చైతన్యం కలిగించండి




పలాస/మందస, మే 10, మేజర్‌న్యూస్: 2024 ఎన్నికలలో పోలింగ్ ఏజెంట్ల, ఓటర్లు, పోలింగ్ సిబ్బంది ఎన్నికల కమిషన్ నియమ నిబంధనల ప్రకారమే నడుచుకోవాల్సి ఉంటుంది 2024 మే 13 /5/2024 సోమవారం న జరగనున్న ఎన్నికలలో మొదటి ఓటుగా పార్లమెంట్ అభ్యర్థికి ,రెండవ ఓటు శాసనసభ అభ్యర్థికి వేయాల్సి ఉంటుంది .ఈ విధానాన్ని ప్రతి పోలింగ్ స్టేషన్లోనూ పోలింగ్ ఆఫీసర్ సక్రమంగా నిర్వహించాల్సిన బాధ్యత ఉంటుంది. 2019లో జరిగిన ఎన్నికలలో కొన్ని పోలింగ్ స్టేషన్లో మొదటగా శాసనసభ అభ్యర్థికి రెండవ ఓటుగా పార్లమెంట్ అభ్యర్థికి ఓటు వేసేలా పోలింగ్ ఆఫీసర్ ఏర్పాట్లు చేయడం వల్ల చాలాచోట్ల గందరగోళం ఏర్పడి ఓటర్లలో గజిబిజి నెలకొంది .ఇది కొంతమంది అభ్యర్థులకు నష్టం కూడా కలిగించింది .కావున ఈసారి ఎన్నికలలో ఆ పొరపాటు జరగకుండా చూసుకోవలసిన బాధ్యత పోలింగ్ సిబ్బంది పైన, పోలింగ్ ఏజెంట్ల పైన ఉంది. జనరల్ ఏజెంట్లు , అభ్యర్థులు పోలింగ్ స్టేషన్లను తనిఖీ చేసినప్పుడు మొదటగా పార్లమెంటు అభ్యర్థి ఓటింగ్కు రెండవసారి శాసనసభ అభ్యర్థికి ఓటు వేసేలా సక్రమమైన పద్ధతిని నిర్వహిస్తున్నారా లేదా అని చూసుకోవలసిన అవసరం ఉంది .ఈ విషయాలను అన్ని పార్టీల ఏజెంట్లకు తెలియజేసి చైతన్యం కలిగించండి .ఎన్నికల సిబ్బంది కూడా తగిన జాగ్రత్తలు తీసుకొని ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు పోలింగ్ స్టేషన్లో సక్రమ నిర్వహణకు చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతున్నాం. ప్రతి ఓటరు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోగలరు.

# ధర్మాన కృష్ణదాస్ సమక్షంలో వైసీపీలోకి పార్టీలో చేరిక

**- పర్లాం మాకివలసలో టిడిపి నుండి వైసీపీలోకి 50 కుటుంబాలు**



జలుమూరు, మే 10, మేజర్‌న్యూస్: జలుమూరు మండలం పర్లాం మాకివలస గ్రామంలో తెలుగుదేశం పార్టీ నుండి 50 కుటుంబాలు వైసిపి తీర్థం పుచ్చుకున్నాయి. మాజీ డిప్యూటీ సీఎం, జిల్లా పార్టీ అధ్యక్షులు, నరసన్నపేట సిట్టింగ్ శాసనసభ్యులు ధర్మాన కృష్ణదాస్ సమక్షంలో శుక్రవారం ఉదయం పార్టీ కండువాలు కప్పుకుని వైసీపీ పార్టీలో చేరారు. వీరందరినీ మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్ సాధర పూర్వకంగా ఆహ్వానించి.. వైసీపీ పార్టీలో అందరికీ సమాన గౌరవం ఉంటుందని మాట ఇచ్చారు. ఈ సందర్భంగా పర్లాం మాకివలస గ్రామస్తులు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై వైసీపీలో చేరుతున్నట్లు మీరు స్పష్టం చేశారు. పర్లాం మాకివలస గ్రామంలో టిడిపి నుండి వైసీపీలోకి చేసిన వారిలో అల్లు జయచంద్ర ప్రసాద్, శిమ్మ గోపాల్, బోర రమణ, చల్ల అప్పయ్య, బోర అప్పన్న, కొర్లు రమేష్, చల్ల అచ్యుతరావు, జమ్ము గోపి, అల్లు రాఘవ, జమ్మూ రాజు, సిమ్మ రామ్ లాల్, జమ్మూ అప్పన్న, జమ్ము గోపి, వెలమల శ్రీనివాస్ తోపాటు 50 కుటుంబాలు వారు ఉన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ వాన గోపి, పిఎ సిఎస్ అధ్యక్షులు పాగోటి రాజప్పలనాయుడు, ఏఎంసీ చైర్మన్ పెరుమళ్ళ తవిటి నాయుడు, మాజీ సర్పంచ్ అల్లు దాలప్పన్న, వెలమల అసిరినాయుడు,దాము మన్మధరావు, వెలమల దొరబాబు, ధర్మాన రమణ, తోపాటు మహిళలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయ సిబ్బంది
# వర్క్ షాపును సద్వినియోగం చేసుకోవాలి

**- ప్రకృతి వ్యవసాయ రీజనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ వి కృష్ణా రావు**

**- డి పి ఎం పి షణ్ముఖరాజు**



గరుగుబిల్లి, మే 10, మేజర్‌న్యూస్: జిల్లాలోని ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి నిర్వహించిన ఒకరోజు వర్క్ షాపును సద్వినియోగం చేసుకోవాలని ప్రకృతి వ్యవసాయ రీజనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ వి కృష్ణారావు అన్నారు. మండల పరిధిలోని తోటపల్లి జట్టు ట్రస్ట్ ప్రాంగణంలో జిల్లాలోని 15 మండలాలకు చెందిన ఎన్ ఎఫ్ ఎలు, ఎం టి ఎల్, ఎం టి ఎస్ మండల యాంకర్స్ కు ఒక రోజు వర్క్ షాపును జిల్లా డి పి ఎం పి షణ్ముఖరాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి పరిస్థితుల్లో సకల జీవరాశులు, మానవులు జీవించడానికి ఇబ్బంది పడవలసి వస్తుందని, దానికి కారణం మన అందరం చేసుకున్న స్వయంకృతాపరాదమని, ఇప్పటికైనా మేలుకొని స్థానిక వనరులను సద్వినియోగం చేసుకుని, ప్రకృతిని పరిరక్షిస్తూ, పెట్టుబడులు తగ్గించు పోవాలన్నారు. అదేవిధంగా దిగుబడులు రైతులకు ఆశాజనకంగా వుండేలా ఈ ఖరీఫ్ సీజన్ నుండి ప్రణాళికలు తయారు చేసి ఆచరించేలా సిబ్బంది కృషి చేయవలసిన అవసరం ఉందన్నారు. ఏడాది పొడవునా రైతులు తమ విస్తీర్ణంలో పంటలు పండించుకునేలా పూర్తి స్థాయిలో అవగాహన పరచాల న్నారు. ఈవర్క్ షాపులో నేర్చుకొన్న అంశాలు ఆచరణలో పెట్టాలని, రైతులకు సిబ్బంది అందు బాటులో వుండాలని, ప్రకృతి వ్యవసాయంలోని రాజీలేని సూత్రాలు తప్పని సరిగా పాటించేలా చూడాలని రీజనల్ పరిదిలోని జిల్లాలలో ఇటు వంటి వర్క్ షాపులను నిర్వహించడం జరుగు తుందన్నారు. జిల్లా డి పి యం పి షణ్ముఖరాజు మాట్లాడుతూ సిబ్బంది తమ యొక్క విధులు, బాధ్యతలు సక్రమంగా నిర్వ హించాలన్నారు. ఈఖరీఫ్ సీజన్లో ప్రతి రైతు నవధాన్యాలు ఒక ఎకరాకి 10 నుంచి 15 కేజీలు చొప్పున వేసుకొని భూమిని సారవంతం చేసు కోవడం వలన ప్రధాన పంటకు అవసరమైన సూక్ష్మ స్థూల పోషకాలు సమృద్ధిగా లభించ టంవలన దిగుబడులు పెరుగు తాయన్నారు. కార్యకర్తలు ఎల్ త్రీ నుండి ఎన్ ఎఫ్ ఏ వరకు చేయవలసిన కార్యక్రమాలు దిశ నిర్దేశం చేశారు. ఈకార్య క్రమంలో జట్టు ట్రస్ట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్ ప్రహరాజ్ , గొర్ల మురళీ మోహన్ , మరడాన గౌరీ శంకర్రావు, డ్రిస్టిక్ పర్సన్ మానస , యాంకర్ పర్సన్‌లు పాల్గొన్నారు.

# ఓటర్ జాబితాలో మీ ఓటు గల్లంతైనా చాలంజ్ ఓటును తీసుకోవచ్చు

వంగర, మే 10, మేజర్‌న్యూస్: ఈ నెల 13 న జరగ నున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎలక్షన్స్ లోగ్రామాల్లో గల అర్హులైనఓటర్లు పోలింగ్ బూత్ కి వెళ్లేసరికి అక్కడ మీ ఓటు లేకపోయినా, ఓటర్ లిస్ట్ లో మీ పేరు గల్లంతైనా, మీ ఓటరుకార్డు, ఆధార్ కార్డు చూపించి చాలంజు ఓటు ను వేయవచ్చును. సెక్షన్ 49ఏ క్రిందను చాలంజి ఓటును ఆ బూతులోగలఎన్నికల అధికారిని అడిగి ఓటు ను వినియోగించే అవకాశంఉంది. మీ ఓటు అప్పటికే వేరే ఎవరైనా వేసేసినట్లయితే, ధైర్యంగా టెండర్ ఓటును అడిగి తీసుకొనే వీలుంటుంది. ఏ బూత్ లో అయినా 14% దాటి "టెండర్ ఓట్లు" పోలైతే, అక్కడ రీ-పోలింగ్ జరుగుతుంది. ఈ మెసేజ్ రానున్న 2024 ఎలక్షన్ల సమయానికి అందరికీ తెలుసుకోవలసినఅవసరంఎంతైనాఉంది. అంతే కాకుండా ఎలక్షన్ బూత్ స్లిప్‌లు మీకు అందజేసిన ఓటర్ స్లిప్పులు ను 1950కి ఎస్ ఎం ఎస్ చేసి ఈ సీఐ (మీ ఓటరు ఐడి) మీకు 15 సెకన్లలో ఎలక్షన్ బూత్ స్లిప్ వస్తుంది.దీనిని స్లిప్పులు

# పదవ తరగతి విద్యార్థులుకు పలు పాఠ్యాంశాలుపై శిక్షణ



బొబ్బిలి, మే 10, మేజర్‌న్యూస్: బొబ్బిలి లో గ్రీన్ బెల్ట్, యూటీఫ్, మాజీ సైనిక సంఘం ఆధ్వర్యంలో 15 రోజులుగా జరుగుతున్న 9 వి తరగతి పాసయి10 వి తరగతి కి వచ్చిన విద్యార్థులు కు ఉచితంగా శిక్షణ ఇవ్వడం జరిగిందని వాసు కళాశాల కరస్పాండెంట్ వాసు తెలిపారు.ఈ మేరకు వివిధ జిల్లాపరిషత్, మున్సిపల్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు సుమారు 120 మందికిక వివిధ సబ్జెక్ట్స్ యందు శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు.ముఖ్యంగా గణిత ము, భౌతిక శాస్త్రం, జీవ శాస్తము ఇంగ్లీష్ సబ్జెక్ట్స్‌లో కోచింగ్ ఇవ్వబడింది.ఈ కార్యక్ర మంలో భాగంగా ప్రభుత్వ ఉపాధ్యాయులు ఈ విధమైన కార్యక్రమము చేపట్టడా న్ని కొనియాడారు. యుటఎఫ్ రాష్ట్ర ప్రతినిధి విజయ గౌరీ మాట్లాడుతూ విద్యా ర్థులందరు మిగిలిన సెలవులు బాగా ఉపయోగించుకోవాలని చెప్పారు. గ్రీన్ బెల్ట్ మూర్తి మాట్లాడుతూ ఈ సదావకాసన్ని ఉపయోగిం చుకోవాలని పిల్లలందరు ఎప్పటినుండే పదవ తరగతి క్ మీద దృష్టిపెట్టి చదివితే మంచి మార్కులు సాధించ గలరు అని నొక్కి వక్కాణించారు. మాజీ సైనికోద్యోగ సంఘ శర్మ మాట్లాడుతూ మీరు చక్కగా ఈసదావకాసన్ని ఉపయోగించినందుకు, ఈ కార్యక్రమ ములో సత్యం నాయుడు, ఎస్.శ్రీనివాసరావు, ఆనం శ్రీనివాసరావు, ప్రవీణ, మల్లేశ్వరరావు, ప్రసన్న, స్వామినాయుడు, చందున్నాయిడు, శశి, సత్యనారా యణ కెప్టెన్ పొలయ్య తదితరులు విద్యార్థులు కార్యక్రమములో పాల్గొన్నారు.

# మూడు రోజులు వైన్స్ బంద్



పలాస/మందస, మే 10, మేజర్‌న్యూస్: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమిషన్ తాజాగా కీలక ఆదేశాలు జారీ చేసింది. మద్యం దుకాణాలను రెండు రోజుల పాటు మూసివేయాలని సూచించింది. మే 11వ తేదీ సాయంత్రం ఆరు గంటల నుంచి 13వ తేదీ సాయంత్రం వరకు వైన్ షాపులు మూతబడనున్నాయి. ఈ మూడు రోజులను డ్రై డేగా ప్రకటించారు. మరోవైపు ఎన్నికల ఫలితాలు వెలువడే జూన్ 4/6/2024 న కూడా మద్యం దుకాణాలు బంద్ కానున్నాయి.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎంపిడిఓ రవికుమార్



**బొబ్బిలి, మే 10, మేజర్‌న్యూస్:** పోలింగ్ కేంద్రాల లో మౌళిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత పంచాయతీ కార్యదర్శుల కు ఎంపిడిఓ పి. రవికుమార్ తెలిపారు.ఈ మేరకు ఆయన శుక్రవారం బొబ్బిలి మండలంలో ని పారాది గ్రామంలో మూడు పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. అనంతరం ఎంపిడిఓ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల వద్ద త్రాగు నీరు, విద్యుత్, తదితర సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులు ను ఆదేశించారు. ఈయనతో పాటు సుధాకర్, తదితర పంచాయతీ కార్యదర్శులు, బిఎల్ ఓలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

## అల్లూరి స్మారక మందిరాల నిర్వహణ పట్ల నిర్లక్ష్యం

### జాతీయ అల్లూరి సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పడాల వీరభద్రరావు



**గొలుగొండ, మే 10, మేజర్‌న్యూస్:** స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు చరిత్ర పట్ల, స్మారక మందిరాల నిర్వహణలో వైయస్సార్ సిపి ప్రభుత్వం ఐదేళ్ల పరిపాలనలో నిర్లక్ష్యం వహించిందని జాతీయ అల్లూరి సీతారామరాజు యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పడాల వీరభద్రరావు ఆరోపించారు. శుక్రవారం ఆయన స్థానిక అల్లూరి సీతారామరాజు స్మారక పార్కును సందర్శించిన సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ గత వైసిపి పరిపాలనలో పార్కు అభివృద్ధికి ఒకసారి రూ.50లక్షలు, మరో సారి రూ.66 లక్షల రూపాయలు మొత్తం 1కోటి 16 లక్షలు ప్రకటించడం జరిగిందని, అయితే ఒక్క రూపాయి కూడా విడుదల చేసి అభివృద్ధి చేయలేకపోయారని ఆయన విమర్శించారు. పార్కులోని భవనాలన్నీ శిధిలావస్థకు చేరుకున్నాయని, పైపులైను దెబ్బతినడం వల్ల పార్కులో మొక్కలకు నీరుపోయకపోవడం వల్ల పచ్చని మొక్కలు ఎండిపోతున్నాయని, పార్కును సందర్శించే పర్యాటకులకు గుక్కెడు మంచినీళ్లు కూడా అందజేయలేకపోవడం సిగ్గుచేటని ఆయన ఎద్దేవా చేశారు. పలుమార్లు ప్రజాప్రతినిధులకు, గిరిజన సంక్షేమ శాఖ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, అయితే ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారయిందన్నారు. ఏదైనా తెలుగుదేశం ప్రభుత్వం అధికారులు ఉన్నప్పుడే పార్కు అభివృద్ధి జరిగిందన్నారు. 1960లో పార్కు ప్రాంతంలో నందమూరి తారక రామారావు, ఆయన సోదరుడు త్రివిక్రమరావు, అల్లూరి అనుచరుడు మల్లు దొర, అల్లూరి చరిత్ర పరిశోధకులు పడాల రామారావు తదితరులు సమావేశమై అల్లూరి చరిత్ర వ్యాప్తికి చర్చించడం జరిగిందని, ఆనాడు నిర్మాణస్యంగా ఉన్న అల్లూరి, గంటం దొర సమాధులు ఉన్న ప్రాంతాన్ని ఎన్టీఆర్ తిలకించి చలించిపోయి, అభివృద్ధి చేయాలని నిర్ణయించుకొని, ఇప్పుడు పార్కు స్మారక మందిరంలో ఉన్న అల్లూరి బస్ట్ కాంస్య విగ్రహాన్ని మద్రాసులో తయారు చేయించి ఎన్టీఆర్ పంపించారన్నారు. బహుశా దేశంలో ఇదే తొలి అల్లూరి కాంస్య విగ్రహం కావచ్చు. తరువాత ఆయన 1983లో ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన తర్వాత 1984లో ఇక్కడ స్మారక పార్కును అద్భుతంగా నిర్మాణం చేశారన్నారు.

2014లో కృష్ణదేవిపేట స్మారక పార్కులో జూలై 1 నుండి నేను, అల్లూరి మేనల్లుడు సత్యనారాయణరాజు అల్లూరి జయంతిని ప్రభుత్వ అధి కారికంగా ప్రకటించాలని, విశాఖ జిల్లాకు అల్లూరి పేరు పెట్టాలని ఆమరణ నిరా హార దీక్ష చేయగా ఆనాడు ముఖ్యమంత్రిగా ఉన్న నారా చంద్రబాబు నాయుడు తెలుగుదేశం ప్రభుత్వం జూలై 2వ తేదీన అల్లూరి జయంతిని ప్రభుత్వం అధికా రికంగా ప్రకటించడం జరిగింది. తర్వాత కాలంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉండగా మంత్రిగా ఉన్న చింతకాయల అయ్యన్నపాత్రుడు 50 లక్షల రూపాయల నిధులు విడుదల చేసి పార్కును మరింత సుందరంగా అభివృద్ధి చేశారని, అందువల్ల జరగబోతున్న ఎన్నికల్లో అయ్యన్నపాత్రుడుకి జాతీయ అల్లూరి సీతారామరాజు యువజన సంఘం మద్దతు తెలుపుతుందని, ఆయన ఎన్నికైతే పార్కు మళ్ళీ అభివృద్ధి చెందగలదని పడాల వీరభద్రరావు అన్నారు. ఈ సందర్భంగా పార్కు ముఖ ద్వారం వద్ద ఉన్న మార్గం చూపించే బోర్డు రెండు వైపులా నూతన స్టిక్కర్ ప్లెక్సీలను పడాల వీరభద్రరావు అతికింపజేసి, ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జాతీయ అల్లూరి సీతారామరాజు యువజన సంఘం కార్యదర్శులు శ్యామలా వరలక్ష్మి, శివంగి నాగేశ్వరరావు, అంబటి వరహాలు రాజు, కార్యవర్గ సభ్యులు పంచాద వెంకటరమణ, లగుడు చిన్నబాబు లు, విశాఖ జిల్లా గాం గంటం దొర మల్లు దొర సేవా సంఘం ప్రధాన కార్యదర్శి వారం రామచంద్రబాబు నాయుడు, కార్యదర్శి కంబాల శంకర్రావు, కార్యవర్గ సభ్యులు గుంటు చిట్టిబాబు, దున్న ధర్మారావు, వి.చలపతిరావు, దాట్ల శ్రీనివాస రాజు, పోతిన వెంకటేశ్వరరావు, కోన సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## స్వేచ్ఛగా ఓటు వేద్దాం : అసిస్టెంట్ కలెక్టర్ వెంకట త్రివినాగ్

### - ఉత్సాహంగా ఫ్లాష్ మాబ్



**విజయనగరం బ్యూరో, మే 10, మేజర్‌న్యూస్:** మనం వేసే ఓటు మన భవిష్యత్తును నిర్ణయిస్తుందని అసిస్టెంట్ కలెక్టర్ సహాదిత్ వెంకట త్రివినాగ్ అన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రతీ ఒక్కరూ స్వేచ్ఛగా ఓటు వేయాలని పిలుపునిచ్చారు. స్వీప్ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని దాసన్నపేట రైతు బజార్ జంక్షన్, గాంధీ బొమ్మ జంక్షన్, కలెక్టరేట్ జంక్షన్ వద్ద విద్యార్థులు ఫ్లాష్ మాబ్ నిర్వహించి, ఓటు హక్కు ప్రాధాన్యత పై అవగాహన కల్పించారు. హుషారైన పాటలకు నృత్యాలను ప్రదర్శించి ఆకట్టుకున్నారు. అసిస్టెంట్ కలెక్టర్ త్రివినాగ్ సైతం విద్యా ర్థులతో కలిసి నృత్యం చేసి ఉత్సాహ పరిచా రు. ఈ సందర్భంగా అసిస్టెంట్ కలెక్టర్ త్రివినాగ్ మాట్లాడుతూ, మన భవిష్యత్తును నిర్ణయించే ఓటును చాలా ఆలోచించి సరై న వ్యక్తికి, స్వేచ్ఛగా ఓటు వేయాలని సూచించారు. కెవైసి యాప్‌లో ప్రతి అభ్యర్థి వివరాలు ఉన్నాయని, వాటిని చూసి సరైన నిర్ణయం తీసుకోవాలని సూచించారు.

మన భవిష్యత్తు మన చేతుల్లోనే ఉందని, దానిని నిర్ణయించుకొనే శక్తి ఓటుకే ఉందని స్పష్టం చేశారు. మే 13న జరిగే ఎన్నికల్లో ప్రతీ ఒక్కరూ తమ ఓటుహక్కును వినియో గించుకొని శతశాతం ఓటింగ్‌ను నమోదు చేయాలని కోరారు. ఎన్నికలు అన్నవి ప్రజాస్వామ్యానికి అతిపెద్ద పండుగ లాంటి వని, ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాల ని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్వీప్ నోడల్ ఆఫీసర్, హౌసింగ్ పిడి శ్రీనివాసరావు, మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ తిరుమలరావు, రీసోర్స్ పర్సన్ పద్మనాభం, హౌసింగ్ అధికారులు, సిబ్బంది, ఆర్.కె డ్యాన్స్ అకాడమి విద్యార్థులు పాల్గొన్నారు.

## 84 మద్యం సీసాలు స్వాధీనం



**దత్తిరాజేరు (విజయనగరం), మే 10, మేజర్‌న్యూస్:** దత్తిరాజేరు మండల కేంద్రంలో 84 మద్యం సీసాలను అసిస్టెంట్ కలెక్టర్, ఎఫ్‌ఎస్టి టీమ్స్ జిల్లా నోడల్ ఆఫీసర్ వెంకట త్రివినాగ్ ఆధ్వర్యంలో ఎఫ్.ఎస్.టి బృందం స్వాధీనం చేసుకుంది. అక్రమంగా మద్యం సీసాలను తరలిస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు, అసిస్టెంట్ కలెక్టర్ త్రివినాగ్ బృందంతో కలిసి అక్కడికి వెళ్లి తనిఖీ చేశారు. దీంతో ఇద్దరు వ్యక్తులు మద్యం సీసాలను వదిలి పరారయ్యారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేశారు. ఈ దాడి ఇద్దరు ఎస్.ఐ.లు, ముగ్గురు పోలీస్ కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

## మైత్రి గ్రంథాలయానికి 'ఎన్నికల భారతం' గ్రంథం బహుకరణ



**గొలుగొండ, మే 10, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం (అరసం) ప్రచురించిన ఎన్నికల భారతం కవితా సంకలనం గ్రంథాన్ని స్థానిక అల్లూరి సీతారామరాజు మైత్రి గ్రంథాలయానికి ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం (అరసం) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాల వీరభద్రరావు గ్రంథాలయ కమిటీ వారికి బహుకరించారు. శుక్రవారం అల్లూరి సీతారామరాజు స్మారక పార్కును సందర్శించిన ఆయన అనంతరం అల్లూరి సీతారామరాజు మైత్రి గ్రంథాలయాన్ని సందర్శించి ఎన్నికల భారతం గ్రంథాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో జాతీయ అల్లూరి సీతారామరాజు యువజన సంఘం కార్యదర్శులు శ్యామల వరలక్ష్మి, శివంగి నాగేశ్వరరావు, అంబటి వరహాలరాజు, గ్రంథాలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ లీలలు వర్ణించ లేనివి

### వంటరి మహిళకు 37 వేలు బిల్లు ఇచ్చిన వైనం

**రామభద్రపురం, మే 10, మేజర్‌న్యూస్:** విద్యుత్ శాఖ లీలలు వర్ణించ నలవి కాదని మళ్ళీ నిరూపించుకున్న ఘటన మండల పరిదిలో కొట్టక్కి గ్రామం లో చోటుచేసుకుంది. శుక్రవారం ఇక్కడ నెలవారీ రీడింగ్ నమోదు చేసుకునే రీడర్ ఇష్టం వెంకమ్మ ఇంటి వద్ద ఇష్టం లక్షుం పేరు మీద ఉన్న 328 సర్వీస్ నంబర్ లో రీడింగ్ తీయగా 37 వేల 484 రూపాయల బిల్లు ఏప్రిల్ నెలకి వచ్చినట్లు విద్యుత్ నెలవారీ బిల్లు రసీదు ఇవ్వడంతో నిరుపేద ఐన వెంకమ్మ ఖంగు తిని ఇదేమిటి ఇంత బిల్లు మాకు ఎలా వస్తుందని లబోదిబో మని ఆవేదన వ్యక్తం చేశారు.

నేను నా కుమారుడు మాత్రమే నివసిస్తున్నమని కేవలం 2 డిజిటల్ బల్బులు,1 ఫ్యాన్ మాత్రమే రాత్రి పూట వినియోగిస్తామని ఇంత బిల్లు వస్తె మా బతుకులు ఎట్లా గడవాలని ఆవేదన చెందారు. ఇలా అక్రమంగా వచ్చిన విద్యుత్ బిల్లు పై దర్యాప్తు చేసి సక్రమ బిల్లు ఇవ్వాలనీ కోరారు.

## ఎన్నికల అధికారులకు మౌలిక సదుపాయాలుపై దృష్టి సారించాలి



**తెర్లాం, మే 10, మేజర్‌న్యూస్:** ఈ నెల 13 న జరుగు అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ జరిపేందుకు వచ్చిన ఎన్నికల అధికారులకు మౌలిక సదుపాయాలు పై దృష్టి సారించాలి అని ఎన్నికల అసిస్టెంట్ అధికారి రాజ్యలక్ష్మి ఆదేశించారు. శుక్ర వారం స్థానిక మండల పరిష త్ సమావేశ మందిరంలో బి. ఎల్. ఓ. ల తో సమావేసమ య్యారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ఎన్నకల కోసం గ్రామాలకు వచ్చిన ఎన్నికల అధికారుల కు సిబ్బందికి వసతి భోజన పదార్థాలు తాగు నీరు కరెంట్ మరుగు దొడ్లు తదితర అంశాలపై దృష్టి సారిం చి కనీస సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆమె వెల్లడించారు. ముఖ్యంగా మహిళా సిబ్బందికి తగిన విధంగా సౌకర్యాలు ఏర్పాటు చేసి మంచి పేరు తీసుకురావాలని ఆమె కోరారు. అలాగే మండల పరిషత్ అభివృధి అధికారి బి. మధుసూదన రావు పలు రకాల సూచనలు సలహాలు అందించారు. కార్యక్రమం లో వారితో పాటు మండల పరిషత్ రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా సబ్ జైల్స్ అధికారి కృష్ణారావుకు ఘన సన్మానం



**శ్రీకాకుళం, మే 10, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా సబ్ జైల్స్ అధికారి బత్తిల కృష్ణారావుకు పాతపట్నం, పాలకొండ, నరసన్నపేట సబ్ జైల్స్ సూపరిండెంట్లు ఇతర సిబ్బంది జైలు కార్యాలయం ఆవరణలో ఘన సన్మానాలు నిర్వహించారు. విధి నిర్వహణలో భాగంలో శుక్రవారం పాతపట్నం పాలకొండ నరసన్నపేట సబ్ జైల్స్ సందర్శించిన జిల్లా సబ్ జైలు అధి కారి బత్తిలి కృష్ణారావు రానున్న కొద్ది రోజుల్లో పదవీ విరమణ చేయనున్న నేప థ్యంలో ఆ సబ్ జైలు కార్యాలయాలలో ముందస్తు పదవీ విరమణ సన్మాన కార్య క్రమాలు నిర్వహించారు. జిల్లాలో ఉత్తమ మైన సేవలు అందిస్తూ, జైలు శాఖ ఆధ్వ ర్యంలో ఖైదీల సంక్షేమం కోసం, సిబ్బం ది బాగోగులు ఉన్నతి కోసం సలహాలు సూచనలు అందించడంలో తమ సహకా రం మరవలేనిదని, సబ్జైల్స్ సందర్శించిన ప్రతిసారి సిబ్బందిని ఆప్యాయతగా పలక రిస్తూ, విధి నిర్వహణలో పాటించవలసిన జాగ్రత్తలను, బాధ్యతలను తెలియజేస్తూ అ పూర్వమైన సలహాలు అందజేసిన కృష్ణా రావు సేవలను కొనియాడిన జైలు శాఖ సిబ్బంది. ఈ సన్మాన కార్యక్రమంలో పాత పట్నం పాలకొండ నరసన్నపేట పర్యవేక్షణ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఏపీలో నాలుగు రోజులు పిడుగులతో కూడిన వర్షాలు

**పలాస/మందస, మే 10, మేజర్ న్యూస్:** ఏపీలో నాలుగు రోజులు పిడుగులతో కూడిన వర్షాలు ఏపీలో మరో నాలుగు రోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని విపత్తు నిర్వహణ సంస్థ వెల్లడించింది. రేపు శ్రీకాకుళం, విజ యనగరం, మన్యం, అల్లూరి, విశాఖ, అనకాపల్లి, ఉభయగో దావరి, కృష్ణా, ఎన్టీఆ ర్, గుంటూరు జిల్లాల్లో పిడుగులతో కూడి న మోస్తరు వానలు పడతాయని తెలిపింది. రాయల సీమ జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురుస్తాయని పేర్కొంది.



## స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

### - పోలింగ్ అధిక శాతం జరిగేలా అందరూ సహకరించాలి - ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో పర్యావరణ సహిత ఓటర్ల అవగాహన - జిల్లా ఎన్నికల అధికారి డా.మనజీర్ జిలాని సామూన్



**శ్రీకాకుళం, మే 10 మేజర్‌న్యూస్:** సాధారణ ఎన్నికల్లో ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి మనజీర్ జిలాని సామూన్ పిలుపునిచ్చారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ శుక్రవారం ఉదయం శ్రీకాకుళం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటుచేసిన పర్యావరణ సహిత ఓటర్ల అవగాహనా కార్యక్రమానికి జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా.మనజీర్ జిలాని సామూన్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రభుత్వ మహిళా కళాశాల ఆవరణలో మొక్కలు నాటి, పలువురికి మొక్కలు అందజేసిన అనంతరం మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో అందరి చేతిలో ఆయుధం ఓటు అని, 18 సంవత్సరాలు నిండి ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ ఎన్నికల్లో పోలింగ్ రోజు ఓటు వేయాలన్నారు. 2019 ఎన్నికల కన్నా ఈ ఎన్నికల్లో ఓటింగ్ శాతం మరింత బాగా పెరగాలని ఆకాంక్షించారు. మహిళలు, వికలాంగులు, ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని, మారుమూల గ్రామాల్లో, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలలో ఓటింగ్ శాతం మరింత పెరగాలని, ఓటర్లు ధైర్యంగా ఓటు వేసేందుకు ముందుకు రావాలని, ఇందుకోసం అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఉదయం 7.00 గంటలనుండి సాయంత్రం 6.00 వరకు పోలింగ్ జరుగుతుందన్నారు. ప్రతీ ఒక్కరు ఓటు హక్కు వినియోగించు కోవాలనే లక్ష్యంతో పలు స్వీప్ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇండియన్ డెంటల్ అసోసియేషన్ శ్రీకాకుళం బ్రాంచ్ దంత వైద్యులు డా. శిల్లా సతీష్ కుమార్ ప్రెసిడెంట్, డా. వంశీకృష్ణ సెక్రెటరీ, డా. ఊడి సంతోష్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ వారి ఆధ్వర్యంలో ర్యాలీ ని జిల్లా కలెక్టర్ జండా ఊపి ప్రారంభించారు ఈ ర్యాలీ మునిసిపల్ కార్యాలయం వరకు జరిగింది. సహాయ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, డిఆర్డిఏ పిడి కిరణ్ కుమార్, ఎల్. డి ఎం, సూర్య కిరణ్, మెప్మా పిడి కిరణ్, ఎన్వైకే కోఆర్డినేటర్ ఉజ్వల్, బీసీ కార్పొరేషన్ ఇడి గడ్డెమ్మ, సాంఘిక సంక్షేమ శాఖ ఉపసంచాలకులు విశ్వ మోహన్ రెడ్డి, గ్రామ, వార్డు సచివాలయాల నోడల్ అధికారి వాసుదేవరావు, స్వీప్ స్వచ్ఛంద సంస్థ కొమ్ము రమణ మూర్తి, ప్రభుత్వ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ డా కె సూర్య చంద్ర రావు, డా. చిన్నా రావు, డా ఎ మోహనరాజు, ఐ. హేమ పద్మజా, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

# "దొర"తనం ఈసారి కొనసాగేనా..!

### ఎక్కడి సమస్యలు అక్కడే ప్రశ్నిస్తున్న వైనం.

### సాలూరు పట్టణంలో వైసీపీ అభ్యర్థి పట్ల విముఖత.

### విపక్ష టిడిపి అభ్యర్థి సింపతి తో గెలుపు ప్రశ్నార్థకం.

పార్వతీపురం, మే10, మేజర్ న్యూస్.. మన్యం జిల్లా సాలూరు నియోజకవర్గ పరిధిలో అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రానున్న ఎన్నికల్లో గెలుపు ముంగిట చతికిల పడే పరిస్థితి కనిపిస్తుంది. గత మూడుదపాలుగా ఎమ్మెల్యేగా గెలిచిన పీడిక రాజన్న దొర ఒక మారు రాష్ట్ర మంత్రిగా పనిచేసిన అనుభవం ఉన్నప్పటికీ నియోజకవర్గానికి శాశ్వత ప్రయోజత కార్యక్రమాలు చేపట్టిన దాఖలాలు లేకపోవడంతో ఈసారి విసుగు చెందిన నియోజకవర్గ ప్రధానికం ప్రత్యామ్నాయ మార్గాలను ఆలోచిస్తున్నట్లు రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. అనూహ్యంగా సాంకేతికపరమైన ఇబ్బందులు తలెత్తిన నేపథ్యంలో మొదటిసారి 2009 ఎన్నికల సమయంలో ఎమ్మెల్యేగా గెలుపొందిన రాజన్న దొర అనంతరం వెన్ను తిరగకుండా వరుసగా మూడుసార్లు గెలిచి ఆధిపత్యాన్ని చలాయించారు. సౌమ్యుడిగా పేరునప్పటికీ నియోజకవర్గానికి చేసిన అభివృద్ధి కనీస స్థాయిలో లేకపోవడంతో మరింత ముఖ్యంగా గెలుపు ఓటములను ప్రభావితం చేసే సాలూరు మున్సిపల్ పట్టణానికి ఆయన కనీసం పట్టించుకోలేదన్న అపవాదు సర్వత్ర వినిపిస్తుంది. మున్సిపాలిటీకి ఎక్స్ అఫీషియల్ మెంబర్ అయినప్పటికీ 15 ఏళ్లలో ఒకసారి కూడా హాజరయ్యి పట్టణ కష్టసుఖాలను ప్రజల ఆకాంక్షలను తెలుసుకోలేదన్న అపవాదును మూటగట్టుకున్నారు. మరింత ముఖ్యంగా ఉన్న



వార్డుల్లో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు సిసి రోడ్లు ఇతరత్రా పట్టణ అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి సారించలేదని పాలన యావత్తు నన్ను ముట్టకు నామాలు కాకి అన్న మాదిరి రిజర్వుగా ఉన్నారన్న ఆరోపణలు పోలింగ్ వేల తల నొప్పి కట్టిస్తున్నాయి. మొన్నటి మున్సిపల్ ఎన్నికల్లో 25 వ వార్డులో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ మొగుడు గంగమ్మకు అధికారికంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బీఫామ్ ఇచ్చినప్పటికీ పక్కదారి నుండి స్వతంత్ర అభ్యర్థికి మద్దతు తెలిపి ఆమె ఓటమికి కారణం కావడంతో ఆమె వర్గీయులు ఎన్నికల ఎమ్మెల్యే పైగురగా ఉన్నారు. అలాగే దాదాపు 2000 పైబడి కార్మికులు జీవన నాడిగా ఉన్న జిగిరామ జ్యూట్ ఫ్యాక్టరీ మూతపడగా తెరిపించడంలో మంత్రిగా పట్టించుకోలేదని ఫలితంగా ఆయా కుటుంబాలు నానా అవస్థలు పడుతున్న సందర్భంగా ఎన్నికల్లో ప్రస్తావనకు రావడం గమనార్హం. ప్రధానంగా రాష్ట్రంలోనే అతి పెద్దదైన మోటర్ కార్మిక సంఘం లారీ వర్కర్ల యూనియన్ సాలూరులో ఉన్న విషయం తెలిసిందే. ఈ సంఘం ద్వారా వేలాది మంది మోటార్ కార్మికులు తమ జీవనోపాధిని గడుపుకుంటున్న విషయం విధితమే వారి సంక్షేమం దృష్ట్యా ఎన్ని మార్లు యూనియన్ కార్యాలయానికి స్థలంతో పాటు వర్కర్ల ఆకాంక్షల మేరకు తీసుకోవలసిన చర్యలపై పట్టించుకోలేదని ఆయా వర్గాలు దొరపై అసహనం వ్యక్తం చేస్తున్నాడు ఎన్నికల్లో ప్రభావం చూపే అవకాశం ఉంది. అలాగే రైతాంగానికి ఎంతో ఉపయోగపడే పెద్ద గడ్డ రిజర్వాయర్ ఎడమ కాలువ నిర్మాణానికి పట్టించుకోకపోవడంతో దాదాపు 8 పంచాయతీలకు చెందిన 500 ఎకరాల పైబడి సాగు ప్రశ్నార్థకంగా మారి రైతు కుటుంబాల్లో అసంతృప్తి ఉన్న విషయం అందుకు ఎమ్మెల్యే తీరు ప్రధానంగా కనిపిస్తుంది. మరింత ముఖ్యంగా ప్రతిష్టాత్మకంగా భావించిన గిరిజన యూనివర్సిటీ నియోజకవర్గ పరిధిలోని పాచిపెంట మండలానికి మంజూరు కాగా ఎమ్మెల్యే నిర్లక్ష్యం కారణంగా పురుగు విజయనగరం జిల్లాకి తరలిపోయిందని అందుకు పూర్తి బాధ్యత ఎమ్మెల్యేదేనన భావన నియోజకవర్గం ప్రజల్లో లేకపోలేదు. అన్నిటికీ మించి మంత్రిగా అధికారం చేపట్టిన తర్వాత నియోజకవర్గ ప్రజలకు దూరమయ్యారని పనిగట్టుకొని విపక్ష తెదేపా నాయకులకు కాంట్రాక్టు పనులు అప్పగించి సొంత పార్టీకి చెందిన వైఎస్ఆర్సిపి వర్గానికి మొండి చెయ్యి చూపుతున్న విషయాన్ని జీర్ణించుకోలేక ఎన్నికల ఆయా వర్గాలు రాజన్న దొరకు దూరమయ్యాయని ఆ పార్టీకి చెందిన నేతలు విశ్లేషించుకోవడం గమనార్హం. వీటితోపాటు గత మూడు మార్లు పోటీ చేసి ఓటమి పాలైన తెలుగుదేశం పార్టీ అభ్యర్థి గుమ్మడి సంధ్యారాణి ఈసారి ప్రచారంలో మరింత కట్టుదిట్టంగా వర్గ విభేదాలు లేకుండా అందర్నీ కలుపుకొని పోయి ఒక్క అవకాశం ఇవ్వండి నియోజకవర్గాన్ని అభివృద్ధి పదాన నడిపించి నేనేంటో రుజువు చేసుకుంటానని అభ్యర్థిస్తూ ఉండడంతో ఆమె పట్ల ఓటర్లకు సానుభూతి కలిగి తెలుగుదేశం పార్టీ తరఫున మక్కువ కనిపిస్తుందని విశ్లేషణ. దీనికి తోడు జనసేన బిజెపి పార్టీలు ఈసారి కూటమిలో ఉండటం సంతృప్తికర రీతిలో వోట్ షేరింగ్ విషయంలో కచ్చితత్వం పాటించడం తెదేపాకు అనుకూలించగా అధికార వైసీపీకి వణుకు పుట్టిస్తుంది. ఏది ఏమైనా రాజన్న దొర ఈసారి నియోజకవర్గంలో గెలుపు అంత ఈజీ కాదని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

# ఎదురీదుతున్న పల్లా

### -స్టీల్ ప్లాంట్ విషయంపై స్పష్టత ఇవ్వని కేంద్రం

### -స్టీల్ ప్లాంట్ ఉద్యోగులు కూటమీ పై గరం గరం



విశాఖపట్నం, మేజర్ న్యూస్ గాజువాక నియోజకవర్గం కూటమి అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు గెలుపునకు ఎదురీదవల్సి వస్తుంది. నేనే గెలుస్తానని ధీమాతో పల్లా శ్రీనివాస్ ఇటు వైపు స్టీల్ ప్లాంట్ ఉద్యోగులను, క్యాడర్ను చిన్న చూపు చూస్తున్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ విషయంపై అనకాపల్లిలో జరిగిన ప్రధాని నరేంద్ర మోడీ సభలో స్టీల్ ప్లాంట్ కోసం ఎటువంటి హామీలు ఇవ్వనందున ఉద్యోగులు ఎటువైపు ఓట్లు వెయ్యాలో ఓట్లు వెయ్యాలో తేల్చుకోలేక తికమక పడుతున్నారు. పల్లాను ఓడించే దిశగా స్టీల్ ప్లాంటు, గంగవరం నిర్వాసితులు, కార్మికులు పనిచేస్తున్నట్టు తెలియ వస్తుంది. కూటమి అభ్యర్థి పల్లా తన విజయాన్ని దక్కించుకునేందుకు ఎంతో కష్టపడాలని పలువురు అభిప్రాయపడుతున్నారు. రోజురోజుకు బిజెపి, జనసేన నాయకులు సపోర్టు కూడా తగ్గడంతో కూటమి అభ్యర్థి పల్లా విజయానికి దరిదాపుల్లో ఎంతో శ్రమ పడవలసి వస్తుందని విశ్లేషకులు అంటున్నారు. కూటమి అభ్యర్థి విజయానికి వ్యతిరేకంగా స్థానిక నాయకులతో పాటుగా స్టీల్ ప్లాంట్ కార్మికులు తీవ్రంగా శ్రమిస్తున్నట్టు తెలియ వస్తుంది. సోమవారం జరగనున్న ఎన్నికలలో పల్లాక వ్యతిరేకంగా ఓటు శాతం పడేవిధంగా వాతావరణం కనిపిస్తుంది. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాడుతున్న పోరాట సంఘం నాయకులు ప్లాంట్ ప్రైవేటీకరణ పై కూటమి నాయకుల ద్వంద వైఖరి ప్రదర్శిస్తున్నారు అంటున్నారు. ఇప్పటివరకు స్టీల్ ప్లాంట్ కు రావలసిన బొగ్గు ఇంకా పోర్టులోనే ఉండడంతో ప్లాంట్ ఉత్పత్తి రోజురోజుకీ తగుముఖం పడుతుందనీ కనీసం కూటమి నాయకులు గంగవరం నిర్వాసితులతో , అదాని గంగవరం పోర్ట్ యాజమాన్యంతో గాని మాట్లాడట్లేదు సరి కదా ప్రైవేటీకరణకు వ్యతిరేకమని చెప్పడం విడ్డూరమంటున్నారు. ఈ రెండు రోజుల్లో నైనా పల్లా తన తీరును మార్చుకుంటే విజయానికి చేరువు అవుతారని పలువురు సీనియర్ నాయకులు అంటున్నారు.

## ఎన్టిపిసి సింహాద్రిలో ప్రారంభమైన జెమ్ 2024



పరవాడ, మే 10, మేజర్న్యూస్: సింహాద్రి ఎన్టిపిసి తన సామాజిక బాధ్యతల నిధుల నుండి బాలికా సంరక్షణ కోసం ప్రత్యేక చర్యలు చేపట్టిందని సింహాద్రి ఎన్టీపీసీ జిజిఎం సంజయ్ కుమార్ సిన్హా అన్నారు. శుక్రవారం ఎన్టిపిసి సింహాద్రి ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న బాలిక సాధికారత కార్యక్రమం జెమ్ 20 24 ను ప్రారంభించారు. గత కొన్ని సంవత్సరాలుగా సింహాద్రి ఎన్టీపీసీలో పరవాడ మండలంలో గల ప్రభుత్వ పాఠశాలలో ఐదవ తరగతి నుండి ఆరవ తరగతిలోనికి ప్రవేశం పొందే కొంతమంది విద్యార్థులను ఎంపిక చేసి వేసవి సెలవులలో ఎన్టిపిసి సింహాద్రి లో ఉచితంగా ఉచిత నివాస వసతితో బాలికలకు పలు రంగాల్లో ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతోంది. దీనిలో భాగంగానే ఈ ఏడాది 2024 సంవత్సరంలో పరవాడ మండలంలో గల 28 పాఠశాల నుండి 120 మందిని విద్యార్థులను ఎంపిక చేసి శిక్షణా కార్యక్రమాన్ని మే 10వ తేదీ నుండి జూన్ 7వ తేదీ వరకు నిర్వహించనున్నామని ఎన్ టి పి సి పి ఆర్ ఓ అఖిలేష్ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ టి పి సి దీపిక లేడీస్ క్లబ్ చైర్మన్ అంజు సిన్హా, అధికారులు ఆర్ఆర్ పరీడ,బీబీ పాత్ర, సింహాద్రి ఎన్టీపీసీ యూనియన్ ల ప్రతినిధులు, దీపిక లేడీస్ క్లబ్ సభ్యులు, విద్యార్థును లకు శి క్షణ ఇచ్చే ఉపాధ్యాయులు, పాల్గొనే విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత ఎన్నికలకు పటిష్టమైన భద్రత

### జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి



**అనకాపల్లి, మే 10, మేజర్న్యూస్:** జిల్లాలో సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా నిష్పక్షపాతంగా జరిగేందుకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి తెలిపారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో ఎన్నికల పరిశీలకులు, ఎస్పీ కేవీ మురళీకృష్ణ లతో కలిసి పోలీసు అధికారులు, కేంద్ర బలగాల అధికారులతో శాంతిభద్రతల నిర్వహణ విషయమై చేపడుతున్న చర్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి నియోజకవర్గానికి డీఎస్పీ స్థాయి పోలీసు అధికారుల్ని నియమించడం జరిగిందని చెప్పారు. జిల్లాలో ఎక్కడా తీవ్రస్థాయి గొడవలు తలెత్తే అవకాశం లేదని అయినా పోలీసు అధికారులు భద్రతా దళాలు అత్యంత జాగరూకతతో విధి నిర్వహణ చేయాలన్నారు. చిన్న పొరపాటుకు కూడా అవకాశం ఇవ్వకుండా ఏమాత్రం ఏమరపాటు లేకుండా ఉండాలన్నారు. పోలింగ్ సిబ్బందిని పోలింగ్ కేంద్రాలకు తీసుకు వెళ్లేటప్పుడు వాహనాన్ని మధ్యలో ఎట్టి పరిస్థితుల్లోనూ ఆపరాదన్నారు.. పోలింగ్ సమయంలో మొదటి మూడు గంటలు, ఆఖరు రెండు గంటలు కీలకమైనవనీ ఆ సమయంలో సమర్ధవంతంగా పనిచేయాలన్నారు. 11వ తేదీ సాయంత్రం 6 గంటల నుండి ఎటువంటి సభలు సమావేశాలు ర్యాలీలు జరగకుండా చూడాలన్నారు. అదేవిధంగా పోస్టర్లు కటౌట్లు ఏర్పాటు చేయరాదన్నారు. ముఖ్యంగా సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఇంటిలిజెంట్ రిపోర్టు ద్వారా ప్రణాళికాయుతంగా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా ఎస్పీ కేవీ మురళీకృష్ణ మాట్లాడుతూ "నో వైలెన్స్-నో రిపోల్" అన భావంతో ప్రతి ఒక్కరూ పనిచేయాలని పిలుపునిచ్చారు. అన్ని పోలింగ్ కేంద్రాల పరిస్థితిని పరిశీలించి అంచనాలు రూపొందించామని సమస్యాత్మక కేంద్రాలకు తగిన బందోబస్తు ఏర్పాట్లు చేసామన్నారు. ఎన్.సి.సి., ఎన్.ఎస్. ఎస్., ఎక్స్ సర్వీస్ మెన్ ల సేవలు వినియోగించుకునే సమయంలో వారిని వేరొక నియోజకవర్గంలో విధులకు వినియోగించు కోవాలని అన్ని విధాలా పరిశీలించి వివాహ రహితులకే ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.పరిశీలకులు మాట్లాడుతూ ఎటువంటి సమస్యలు తలెత్తకుండా నిష్పక్షపాత పారదర్శక మైన ఎన్నికలు జరిగేలా అందరూ కృషి చేయాలన్నారు. ఆఖరు రెండు రోజులలో వివిధ స్థాయిలలో ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించే అవకాశాలు ఉన్నందున సూక్ష్మస్థాయిలో తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో సాధారణ పరిశీలకులు దల్జీత్ సింగ్ మంగత్, రాకేష్ కుమార్, మోహన్ దహికర్, రామస్వామి, ఏ ఎస్ పి బి.విజయభాస్కర్ ఆరు నియోజకవర్గాల డిఎస్పీలు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు డి రామ్మూర్తి ఇతర పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆచార్య అప్పారావుకు చందు సుబ్బారావు సాహిత్య సేవా పురస్కారం.

విశాఖపట్నం , మార్చి 10, మేజర్న్యూస్ :ఆచార్య చందు సుబ్బారావు లిటరరీ అండ్ కల్చరల్ ట్రస్ట్ ప్రతి యేట ఇస్తున్న సాహిత్య సేవా పురస్కారం 2024 సంవత్సరానికి ఆంధ్ర విశ్వ విద్యాలయం తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య జర్ర అప్పారావుకు ఇవ్వాలని ట్రస్ట్ కమిటి నిర్ణయించిందని, ట్రస్ట్ చైర్మన్ ఆచార్య కె యస్. చలం,కార్యదర్శి ఉప్పల అప్పలరాజు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. తెలుగు సాహిత్యానికి - సంస్కృతికి పట్టుగొమ్మగా విలసిల్లిన ఆంధ్ర విశ్వ విద్యాలయం తెలుగుశాఖ చాలాకాలం తరువాత జనం నోళ్ళలో నానుతోంది. అందుకు కారణం ఆశాఖ కొంత కాలంగా గురజాడ ,గిడుగు, తాపీ ధర్మారావు వంటి తెలుగు వైతాళికులను గుర్తు చేస్తూ అనేక సదస్సులు - సమావేశాలూ ఏర్పాటు చేస్తుంది. దీని వెనుక తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య జర్ర అప్పారావు కృషి, నిబద్ధత వుంది. చాలాకాలం తరవాత విశాఖ భూమి పుత్రుడు తెలుగు శాఖ అధ్యక్షుడయ్యాడు. తన మూలాలు వెలుగు చూసేలా కృషి చేస్తున్నాడు. ఆయన్ని ప్రోత్సహించి పదిమందికీ స్ఫూర్తినిచ్చేందుకు చందు సుబ్బారావు సాహితీ పురస్కారాన్ని ఆచార్య జర్రా అప్పారావు కి ఈనెల 18వ తేదీన విశాఖ పౌరగ్రంథాలయంలో చందు ట్రస్ట్ నిర్వహించే సభలో అందిస్తారు. ఈ సభకు పూర్వ యుపిఎస్సి సభ్యులు , ట్రస్ట్ చైర్మన్ ఆచార్య కె. ఎస్. చలం అధ్యక్షత వహిస్తారు. ఆది కవి నన్నయ విశ్వవిద్యాలయం పూర్వ వైస్ చాన్సలర్ ఆచార్య ముర్రు ముత్యాలనాయుడు ముఖ్య అతిథిగా పాల్గొంటారు. ఆచార్య చందు సుబ్బారావు సందేశమిస్తారు. ఆచార్య జర్రా అప్పారావు గూర్చి ఆచార్య వెలమల సిమ్మన్న ప్రసంగిస్తారు. ఈ అవార్డుకుగాను 10 వేల రూపాయలు, శాలువతో సత్కరించి, ఒక జ్ఞాపికను అందజేస్తారని ప్రకటించడమైనది. గతంలో ఈ పురస్కారం పొందినవారు ప్రజాకవి వంగపండు ప్రసాదరావు, శిఖామణి ,పద్మశ్రీ కొలకలూరి ఇనాక్, గోరెటి వెంకన్న ప్రొఫెసర్ సాతుపాటి ప్రసన్నశ్రీ డా? డి.వి. సూర్యారావు వున్నారని పేర్కొన్నారు.

## అనకాపల్లిలో పోలైనపోస్టల్ బ్యాలెట్ వివరాలు

**అనకాపల్లి, మే 10, మేజర్న్యూస్:** అనకాపల్లి జిల్లాలో పోలైనపోస్టల్ బ్యాలెట్ వివరాలను శుక్రవారం ఎన్నికల అధికారులు ప్రకటన ప్రకటించారు . పోలైన పోస్టల్ బ్యాలెట్ ల మొత్తం 16456 కాగా , వీటిలో అనకాపల్లి జిల్లాలో 12,309 పార్లమెంటు నియోజకవర్గానికి చెందినవి అని తెలిపారు .మిగిలిన 4147 ఓట్లు ఇతర అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన వి అని ఒక ప్రకటనలో తెలిపారు.

# పరవాడలో ఉమ్మడి కూటమి బహిరంగ సభ విజయవంతం



**పరవాడ, మే 10, మేజర్న్యూస్:** ఉమ్మడి కుటమి తరఫున తనను గెలిపిస్తే పరవాడ ప్రాంత అభివృద్ధికి మరింతగా కృషి చేస్తానని కూటమి పెందుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి పంచకర్ల రమేష్ బాబు అన్నారు. స్థానిక కూటమి నాయకుల ఆధ్వర్యంలో సంత బయలు వద్ద శుక్రవారం భారీ బహిరంగ సభ నిర్వహించారు . ఈ సభలో ముఖ్య అతిథులుగా పరవాడ అనకాపల్లి ఎంపీ అభ్యర్థి అనకాపల్లి కూటమి ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కంచికచర్ల రమేష్ బాబు తో పాటు విశాఖపట్నం జిల్లా టిడిపి అధ్యక్షులు పెందుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జి హాజరయ్యారు. బహిరంగ సభలో కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి పంచకర్ల రమేష్ బాబు మాట్లాడుతూ పరవాడ ప్రాంతం అభివృద్ధికి తాను పనిచేస్తానని అన్నారు స్థానిక పరిశ్రమలలో ఉపాధి కల్పించేందుకు మొదటి ప్రధాని ఇతని ఇస్తానని అన్నారు గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టడం ప్రజలకు ఉపయోగపడే విధంగా పనులు చేపడతామని ప్రకటించారు. పరవాడ ప్రాంతంలో కాలుష్య%శీ% లేకుండా చూస్తారని అన్నారు ఎన్టిపిసి నుండి తీవ్ర కాలుష్యాన్ని ఎదుర్కొంటున్న మూల స్వయంవరం గ్రామస్తులకు కాలుష్యం బాధ నుండి విముక్తి కల్పించేందుకు మొదట ప్రాధాన్యతగా తీసుకుంటానని అన్నారు. ఫార్మాసిటీ కి అను కుని ఉన్న తాడి గ్రామం తరలింపు పై కూడా తగిన విధంగా నిర్ణయం తీసుకునే నిర్ణయం తీసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి పని జరిగే విధంగా చూస్తారని అన్నారు. ఎన్నికలలో గాజు గ్లాస్ గుర్తుపై ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. పరవాడ మండలంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు అందే విధంగా ప్రత్యేక చర్యలు చేపట్టి పూర్తి చేస్తానని ప్రకటించారు. ఈ సమావేశంలో కూటమి నాయకులు మాజీ ఎంపిపిలు పైల జగన్నాథరావు, మాదంశెట్టి నీల బాబు ,మాసవరపు అప్పలనాయుడు, పరవాడ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పైల సన్యాసిరావు మాస్టారు,జనసేన పార్టీ సీనియర్ నాయకులు మోటూరు సన్యాసినాయుడు , పరవాడ సర్పంచ్ సిరపురపు అప్పలనాయుడు,తెలుగుదేశం పార్టీ నాయకులు అనకాపల్లి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కన్నూరు వెంకటరమణ ,తానం సర్పంచ్ కన్నూరు దేవి,ముత్యాలమ్మ పాలెం సర్పంచ్ సుజాత ముత్యాలు, రాష్ట్ర పంచాయతీరాజ్ సర్పంచ్ ల సంఘం నాయకులు చింతకాయల ముత్యాలు,జనసేన పార్టీ మండల అధ్యక్షులు బొద్ధపు శ్రీనివాస్, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు వియ్యపు చిన్న, బిజెపి పార్టీ మండల అధ్యక్షులు పిల్లా జగదీష్ బిజెపి నాయకులు గండినమో ,పట్టాభి ప్రసాద్, జనసేన పార్టీ నాయకులు గోవింద్, చుక్క నాగు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ గా అవకాశం ఇవ్వాలి..!

విశాఖపట్నం, మే 10, మేజర్న్యూస్ :త్వరలో ఏర్పాటు కానున్న టీడీపీ ప్రభుత్వంలో తమకు ఎమ్మెల్సీగా ఎంపిక చేయాలని టీడీపీ అధ్యక్షులు నారా చంద్రబాబును కోరినట్టు ఆ పార్టీ పార్లమెంట్ పార్టీ ఉపాధ్యక్షుడు విల్లూరి డాక్టర్ చక్రవర్తి కోరారు. ఈ మేరకు విశాఖ పర్యటనలో ఉన్న చంద్రబాబును పార్టీ కార్యాలయంలో టిడిపి రాష్ట్ర బీసీ గరవ సామాజిక వర్గం సాధికారిక సమితి సభ్యురాలు తిరుమల దేవితో కలసి ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు. గత 39 ఏళ్లుగా పార్టీకి విధేయులుగా సేవలందించి ఇటీవలి ఎన్నికల్లో విశాఖ దక్షిణ శాసనసభ స్థానం కోసం దరఖాస్తు చేసుకున్నామని, కానీ కూటమి పొత్తుల కారణంగా తమకు అవకాశం లేదని గ్రహించి, అధిష్టానం ఆదేశాలమేరకు కూటమి అభ్యర్థి వంశీకృష్ణకు, విశాఖపార్లమెంట్ అభ్యర్థి శ్రీ భరత్ కు మద్దతు తెలిపి వారి విజయానికి కృషిచేస్తున్నామని తెలిపారు .త్వరలో ఏర్పాటుచేసే ప్రభుత్వంలో తమలో ఒకరికి శాసనమండలి లేదా రాష్ట్రస్థాయి పదవి కేటాయించాల్సిందిగా అధినేత చంద్రబాబుకు వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు.సానుకూలంగా స్పందించిన చంద్రబాబు తగిన ప్రాధాన్యత కల్పిస్తానని హామీ ఇచ్చినట్లు చక్రవర్తి దంపతులు తెలిపారు.

## శ్రీ అభయ దుర్గా దేవి వార్షికోత్సవం

### పండగ మహోత్సవంలో కేకే రాజు



అక్కయ్యపాలెం మే 10 మేజర్ న్యూస్ విశాఖ ఉత్తర నియోజకవర్గం పరిధి 24 వ వార్డు నక్కవానిపాలెంలో శ్రీ శ్రీ శ్రీ అభయ దుర్గా దేవి వార్షికోత్సవం పండగ మహోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ మహోత్సవంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కేకే రాజు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో 24 వ వార్డు కార్పొరేటర్ సాడి పద్మా రెడ్డి, మాజీ కార్పొరేటర్ జీవీ రమణి మరియు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# రానున్నది వైసీపీ ప్రభుత్వమే

### -ఫ్యాన్ ప్రభంజనాన్ని ఎవరు ఆపలేరు

### - మళ్లీ మన ముఖ్యమంత్రి జగనే

### -టిడిపి ది అంతా ధమా బుష్ ప్రచారం

### -చంద్రబాబు కూటమి ని ప్రజలు నమ్మడం లేదు

### :మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్



సారవకోట/నరసన్నపేట మే 10(మేజర్ న్యూస్ ):

రానున్న ఎన్నికల్లో సత్తా చాటేది... గెలిచేది వైసీపీ ప్రభుత్వం మేనని... ఉప్పెనల వస్తున్న ఫ్యాన్ ప్రభంజనాన్ని ఎవరు ఆపలేరని మాజీ డిప్యూటీ సీఎం జిల్లా పార్టీ అధ్యక్షులు నరసన్నపేట నియోజకవర్గం సిటింగ్ శాసనసభ్యులు ధర్మాన కృష్ణ దాస్ స్పష్టం చేశారు.లి శుక్రవారం లిసారవకోట మండలం కుమ్మరిగుంటలి పంచాయతీలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమానికి అధిక సంఖ్యలో కుమ్మరి గుంట గ్రామ ప్రజలు హాజరై ఊరి మనవడికి బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పార్టీలను పొత్తులను నమ్ముకోలేదని... పేద ప్రజలను.. తెలుగింటి ఆడపడుచులను నమ్ముకున్నారని... పేదల పక్షపాతి గా నిలిచిన జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రి చేసి రుణం తీర్చుకోవాలని ఆయన కోరారు. రెండు రోజుల్లో జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని... పద్నాలుగేళ్ళు ముఖ్యమంత్రిగా చేసి ఏనాడు పేద ప్రజల కోసం ఆలోచించని... చంద్రబాబు ఈనాడు సూపర్ సిక్స్ అంటూ అమలు కాని హామీలు గుప్పిస్తున్నారని... చంద్రబాబు మేనిఫెస్టో సూపర్ సిక్స్ కాదని.. అది డూపెర్ సిక్స్ అని... అందమైన పసుపు రంగు అబద్దాల పుట్ట అని ఆయన దుయ్యబెట్టారు. మళ్లీ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాటు కావడం ఖాయమని... దేశవ్యాప్తంగా ప్రముఖ సంస్థలు చేపడుతున్న సర్వేల్లో ఇదే తేటతెల్లం అవుతుందని ఆయన చెప్పుకొచ్చారు. ప్రజలందరూ విజ్ఞతతో ఆలోచించాలని.. విశాల ప్రయోజనాల కోసం అందరూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రి చేయాలని... నరసన్నపేట నియోజకవర్గం లో మళ్లీ తనను ఆశీర్వదించాలని ఆయన అభ్యర్థించారు. స్వార్ధ రాజకీయాలు కోసం పార్టీలు మారిన నాయకులు కొందరైతే.. అదే గ్రామాల్లో ప్రజలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణ దాస్ తాతగారి ఊరైన కుమ్మరి గుంట గ్రామంలో... మనవడికి జననీరాజనం పట్టారు. కుంకుమ తిలకాలు.. కర్పూర హారతులు తో ఘన స్వాగతం పలికారు. అధిక సంఖ్యలో గ్రామస్తులు ప్రచార ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వరుదు వంశీకృష్ణ, వరుదు దేవీప్రసాద్, చిన్నాల లక్ష్మీనారాయణ నాయుడు, యాళ్ల శ్యామసుందర్, పిఎ సిఎస్ అధ్యక్షులు గెల్లంకి వెంకట్రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ పెరుమాళ్ల తవిటినాయుడు, వైస్ ఎంపీపీలు గుణుపురం రామారావు, పారశెల్లి తేజేశ్వరరావు, కోరుకొండ శంకర్రావు , కొండల బాబూరావు, వెలమల సింహాచలం, జేసి ఎస్ కన్వీనర్ నక్క తులసీదాస్ నిక్కు రాజశేఖర్ మాస్టారు, బాదన కృష్ణారావు పల్లి కృష్ణయ్య , గెదెల క్రాంతి కుమార్, శరత్ కుమార్ తోపాటు మండల సర్పంచులు ఎంపీటీసీలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## క్రికెట్ ట్రయల్స్‌లో మట్టి మాణిక్యాలు

### - ఏపీఎల్ రైజింగ్ స్టార్స్‌కు భారీ స్పందన

### - ప్రతిభ కలిగి గుర్తింపులేని క్రికెటర్లకు చక్కటి అవకాశం

### - ఏసీఏ కార్యదర్శి ఎస్.ఆర్.గోపినాథ్ రెడ్డి



విశాఖపట్నం, మే 10, మేజర్న్యూస్ : ప్రతిభ ఉండి గుర్తింపులేని మారుమూల ప్రాంతాల్లోని యువ క్రికెటర్ల కోసం ఏపీఎల్ రైజింగ్ స్టార్స్ పేరుతో ఏసీఏ నిర్వహించిన ట్రయల్స్‌కు భారీ ఎత్తున తరలివచ్చారు. ఇప్పటికే ఏసీఏ విడుదల చేసిన వేలం అర్హత జాబితాలో చోటు దక్కని వారు ట్రయల్స్‌లో పాల్గొని ఏపీఎల్ సీజన్- 3లో స్థానం దక్కించుకునేందుకే రైజింగ్ స్టార్స్ ముఖ్య ఉద్దేశం అని ఏసీఏ కార్యదర్శి ఎస్.ఆర్.గోపినాథ్‌రెడ్డి వెల్లడించారు. విశాఖలోని ఏసీ - వీడీసీఏ స్టేడియం 'బి' గ్రౌండ్, గుంటూరు జిల్లా మంగళగిరి ఏసీఏ స్టేడియం, కడపలోని వైఎస్ఆర్ఆర్ ఏసీఏ స్టేడియంలలో బుధవారం నిర్వహించిన ట్రయల్స్‌కు రాష్ట్రం నలుమూలల నుంచి దాదాపు వెయ్యి మంది ఆటగాళ్లు హాజరయ్యారు. ఆయా ప్రాంతాల్లో ఫ్రాంఛైజీలు, సెలెక్టర్లు ఆటగాళ్ల పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఏసీఏ కార్యదర్శి ఎస్.ఆర్.గోపినాథ్‌రెడ్డి మాట్లాడుతూ ఏపీఎల్‌లో స్థానం సంపాదించుకునేందుకు ఈ వేదిక ఎంతో ఉపయోగపడిందన్నారు. ఏసీఏ అధ్యక్షులు పి.శరత్‌చంద్రారెడ్డి నాయకత్వంలో గతంలో ఎప్పుడూ లేనివిధంగా ప్రతిభ ఉన్న యువ క్రికెటర్లను గుర్తించి భవిష్యత్తులో వారికి మంచి అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.